# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 312, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శుక్రవారం - 24 - జనవరి - 2025


## యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ నోటిఫికేషన్ విడుదల..
## ఈసారి ఎన్ని పోస్టులున్నాయంటే..?

వివరాలు 2లో..




న్యూఢిల్లీ : యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీఎస్ఈ) 2025 నోటిఫికేషన్, ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) ఎగ్జామినేషన్ 2025లను తాజాగా విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని వివిధ కేంద్ర సర్వీసులకు చెందిన దాదాపు 979 సివిల్ సర్వీసెస్ పోస్టులను ఈ ఏడాది భర్తీ చేయనున్నారు. వీటితోపాటు 150 ఐఎఫ్ఎస్ సర్వీస్ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రకటన జారీ చేశారు. కాగా గతేడాది 1,056 సివిల్ సర్వీస్ ఉద్యోగాలకు ప్రకటన జారీ అయిన సంగతి తెలిసిందే. డిగ్రీలో ఉత్తీర్ణత సాధించిన

## ఫ్రెండ్ ఫ్రెండే.. బిజినెస్ బిజినెస్సే..
## ఇండియాతోనూ ట్రంప్ ట్రేడ్ వార్ ??



వివరాలు 2లో..

న్యూఢిల్లీ : ఇకపై ఆయన తీసుకునే ప్రతీ నిర్ణయాన్ని ఇంతే ఆసక్తిగా గమనించాల్సి ఉంటుంది. 2017 నుంచి 2020 వరకూ అమెరికా అధ్యక్షుడిగా ఉన్నారు ట్రంప్. ఆ సమయంలో ఫారిన్ పాలసీలో చాలానే మార్పులు తీసుకొచ్చారు. పైగా%ౌ%అసలు ఎవరూ ఊహించని నిర్ణయాలు తీసుకున్నారు. పారిస్ ఒప్పందం నుంచి బయటకు వచ్చేశారు. వెంటనే ఇరాన్ న్యూక్లియర్ డీల్‌ని కూడా పక్కన పెట్టేశారు. ఆ తరవాత నార్త్ కొరియా కిమ్‌కి షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆయనతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఇలా తన మార్క్ నిర్ణయాలతో దూసుకెళ్లారు. ఈ మూడేళ్లలో ఇండియాతో మంచి మైత్రి పెంచుకున్నారు. ఎన్నో సవాళ్లున్నప్పటికీ..

# ప్రతి ఒక్కరూ నేతాజీ
# అడుగుజాడల్లో నడవాలి

### భారతదేశ వారసత్వం గురించి బోస్ గర్వపడుతున్నారు

- సుభాస్ చంద్రబోస్ జయంతి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు
- అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు ఐక్యంగా ఉండాలి
- నేతాజీని స్మరించుకుంటూ ప్రధాన మంత్రి, "ఆయన ఎప్పుడూ సుఖవంతమైన జీవితంలో చిక్కుకోలేదు
- ఇక్కడే తొలిసారి నేతాజీ త్రివర్ణ పతాకం ఎగరేశారని తెలిపారు ప్రధాని మోదీ
- ప్రతి ఒక్కరూ నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలి

న్యూఢిల్లీ : నేతాజీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్ నిర్వహిస్తున్నారు. సుభాస్

### నేతాజీ జయంతి సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ కీలక విజ్ఞప్తి..!




చంద్రబోస్ జయంతి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం(జనవరి 23) ఆయనకు నివాళులర్పించారు. అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ప్రజలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశాన్ని బలహీనపరిచేందుకు,

*ఇవాళ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా..పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా అండమాన్ దీవులకు బోస్ పేరు పెట్టడం, ఇండియా గేట్ వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఆయన జయంతిని 'పరాక్రమ్ దివస్'గా జరుపుకోవడం తదితర కార్యక్రమాలను ఆయన ప్రభుత్వ హయాంలో ప్రధాని ప్రస్తావించారు.*

## ఢిల్లీ యువతకు ఉపాధిపై హామీనిస్తూ కేజ్రీవాల్



- ఉద్యోగ, ఉపాధి కల్పించడమే తన లక్ష్యమన్న కేజ్రీవాల్
- నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఓ ప్రణాళికను రూపొందిస్తున్నామని వెల్లడి
- పంజాబ్‌లో 48 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడి

## ఎవరెస్ట్ అధిరోహకులకు షాక్..
## ఫీజు పెంచేసిన నేపాల్ సర్కార్



కాఠ్మాండు: ఎవరెస్ట్ శిఖరం ఎక్కే పర్వతారోహకులకు.. నేపాల్ సర్కారు షాక్ ఇచ్చింది. ప్రపంచంలోని అత్యంత ఎత్తైన ఆ పర్వతాన్ని ఎక్కాలంటే ఇప్పుడు భారీ ఫీజులు చెల్లించాల్సిందే. పర్వతారోహకుల ఫీజును 36 శాతం పెంచేసింది నేపాలీ ప్రభుత్వం. మౌంటనేరింగ్‌కు సంబంధించిన కొత్త నిబంధనలను ఆ దేశ టూరిజం శాఖ రిలీజ్ చేసింది.

## చెక్ బౌన్స్ కేసుపై క్లారిటీ ఇచ్చిన రామ్ గోపాల్ వర్మ



- చెక్ బౌన్స్ కేసులో ఆర్జీవీకి 3 నెలల జైలు శిక్ష విధించిన ముంబయి అంధేరీ కోర్టు
- అలాగే వర్మపై నాన్‌బెయిలబుల్ వారెంట్ కూడా జారీ
- ఈ కేసుకు సంబంధించి ఎక్స్ వేదికగా స్పందించిన దర్శకుడు
- ఇది తన మాజీ ఉద్యోగికి సంబంధించిన రూ. 2.38 లక్షల చెక్ బౌన్స్ కేసు అని వివరణ

## ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా దావోస్ పర్యటన...
# తిరుగుప్రయాణమైన చంద్రబాబు

- ముగిసిన చంద్రబాబు దావోస్ పర్యటన
- నాలుగు రోజుల పాటు వరుస సమావేశాల, సదస్సులతో బిజీ
- వివిధ దిగ్గజ సంస్థలకు ఆహ్వానం
- దావోస్ లో ఉండనున్న నారా లోకేశ్



అమరావతి : ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం కోసం నెట్వర్క్ ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగు రోజుల దావోస్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ నాలుగు రోజులు ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలు-అధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే... మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని

## పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు



- డయాఫ్రమ్ వాల్ పనులను పరిశీలించిన నిమ్మల రామానాయుడు
- నిర్వాసితుల ఖాతాల్లోకి వెయ్యి కోట్లు జమ చేశామని వెల్లడి
- మూడు కట్టర్ల ద్వారా డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్న మంత్రి

## ఐటీ ఇండస్ట్రీలో ఉండాలంటే నిజమైన ప్రతిభ.. అంకితభావం అవసరం.. సీఎం రేవంత్‌కు కేటీఆర్ కౌంటర్



హైదరాబాద్: ఐటీ పరిశ్రమలో ఉండాలంటే నిజమైన ప్రతిభ, విద్య, అంకితభావం చాలా అవసరం.. కానీ సంచుల కొద్ది డబ్బులతో ఎమ్మెల్యేలను కొనడానికి, ఢిల్లీ బాసులకు డబ్బులు పంపించడానికి ఇలాంటివాటితో పనిలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) అన్నారు. ఐటీ ఉద్యోగుల మేధస్సు, అవిశ్రాంత శ్రమే ఆధునిక సాంకేతిక ప్రపంచానికి వెన్నెముక అని చెప్పారు. వారే లేకుంటే ప్రగతి రథచక్రాలు ఆగిపోతాయన్నారు. కేటీఆర్ ఐటీ ఎంప్లాయ్ కాబట్టి ఎంప్లాయ్ మైండ్‌సెట్‌తో ఆలోచిస్తాడు. నేను పొలిటీషియన్‌ని, పాలసీ మేకర్‌ని.. నాకు అన్ని తెలవాల్సిన అవసరం లేదంటూ దావోస్‌లో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందించారు. 'తనను ఓ ఐటీ ఉద్యోగి అంటూ తక్కువ చేసి మాట్లాడొచ్చని అనుకునేవాళ్లకు ఒకటే చెప్పదలచుకున్నా.



## సీతక్క సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భం ఓ వైపు మరోవైపు ముంచుకొస్తున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో రేవంత్ రెడ్డి సర్కారు ప్రజలకు చేరువ అయేందుకు గ్రామ సభలకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. మంగళవారం నుంచి ఈ సభలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా , కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలకు లబ్ధిదారులను

## సింగపూర్ కాన్సుల్ జనరల్ తో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశం



- పవన్ క్యాంపు కార్యాలయానికి వచ్చిన సింగపూర్ దౌత్యాధికారులు
- పవన్ తో మర్యాదపూర్వక భేటీ
- ఏపీ-సింగపూర్ సంబంధాల బలోపేతంగా దిశగా సమావేశం

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ సింగపూర్ దౌత్యాధికారులతో సమా వేశమయ్యారు. సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్, సింగపూర్ కాన్సుల్ వైష్ణవి వాసుదేవన్ ఇవాళ ఉదయం క్యాంపు కార్యాలయానికి వచ్చారు.

## దావోస్ లో తెలంగాణ ప్రభుత్వం సూపర్ సక్సెస్....
# రికార్డు స్థాయిలో ఒప్పందాలు!

- 10 కంపెనీలతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందాలు
- రాష్ట్రానికి రానున్న పెట్టుబడుల విలువ రూ. 1.32 లక్షల కోట్లు
- గత ఏడాది కంటే మూడు రెట్లు పెరిగిన పెట్టుబడులు
- తెలంగాణతో అమెజాన్ భారీ ఒప్పందం.. రూ.60,000 కోట్ల పెట్టుబడులతో అతిపెద్ద డేటా సెంటర్!



హైదరాబాద్ : తెలంగాణకు భారీ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి విజయవంతంగా పర్యటనను ముగించారు. రికార్డు స్థాయిలో పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ప్రభుత్వం సూపర్ సక్సెస్ అయింది. మూడు రోజుల దావోస్ పర్యటనలో ఏకంగా రూ. 1.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. మొత్తం 10 కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందాలు చేసుకుంది. కొత్త ఒప్పందాలతో 46 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. గత ఏడాది దావోస్ పర్యటనతో

## యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ నోటిఫికేషన్ విడుదల..
# ఈసారి ఎన్ని పోస్టులున్నాయంటే..?

మొదటి పేజి తరువాయి

అభ్యర్థులు ఎవరైనా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్- 2025కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత పొంది ఉంటే సరిపోతుంది. ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ఎగ్జామినేషన్- 2025కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు మాత్రం నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా నిర్దిష్ట విభాగాల్లో డిగ్రీలో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అలాగే అభ్యర్థుల వయసు వయసు 21 నుంచి 32 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వ్‌డ్ కేటగిరీకి అభ్యర్థులకు వయోపరిమితలో సడలింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. జనవరి 22, 2025వ తేదీ నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమయ్యాయి. ఫిబ్రవరి 11, 2025వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం ఉంటుంది. దరఖాస్తు ఫీజు కింద జనరల్ అభ్యర్ధులు రూ.100 చెల్లించవల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళా అభ్యర్థులు ఎలాంటి ఫీజు చెల్లించవల్సిన అవసరం లేదు. ప్రిలిమ్స్, మెయిన్స్ రాత పరీక్ష, ఇంటర్వ్యూ, రిజర్వేషన్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. సివిల్ సర్వీసెస్ పోస్టులకు, ఫారెస్టు సర్వీస్‌లకు రెండింటికీ కలిపి ఒకే ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహిస్తారు. ఇక మెయిన్స్ పరీక్షలు మాత్రం వేర్వేరుగా వేరే తేదీల్లో నిర్వహిస్తారు.

ప్రిలిమ్స్ పరీక్ష ఎలా ఉంటుందంటే..

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్, ఫారెస్ట్ సర్వీస్ పోస్టులకు ప్రిలిమినరీ పరీక్షలో మొత్తం రెండు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌కు 2 గంటల్లో 200 మార్కులకు నిర్వహిస్తారు. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో జరు గుతాయి. రెండు పే పర్లలో ప్రశ్నలు ఆబ్జెక్టివ్ టైప్ తరహాలో మాత్రమే ఉంటాయి. ప్రతి తప్పు సమాధానానికి నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్ష రాసేందుకు అర్హత సాధిస్తారు.

## ఫ్రెండ్ ఫ్రెండే.. బిజినెస్ బిజినెస్సే..
# ఇండియాతోనూ ట్రంప్ ట్రేడ్ వార్ ??

మొదటి పేజి తరువాయి

డిఫెన్స్ నుంచి ట్రేడింగ్ వరకూ అన్ని సెక్టార్లలోనూ ఇండియా, అమెరికా బంధం బలపడింది. ఇప్పుడు మరోసారి ట్రంప్ ప్రెసిడెంట్ సీట్‌లోకి వచ్చేశారు. దీన్ని ట్రంప్ 2.0 గా చెబుతున్నారంతా. ఈ హయాంలోనే భారత్, అమెరికా రిలేషన్స్ ఎలా ఉంటాయన్న అనుమానాలతో పాటు..ఇలా ఉండొచ్చేమో అన్న అంచనాలూ మొదలయ్యాయి. అయితే..ఇమిగ్రేషన్ పాలసీ, %ఎ1దీ% వీసాలు, గ్రీన్‌కార్డ్‌లు..వీటన్నింటిపైనా ఇప్పటికే రకరకాల చర్చలు జరుగుతున్నాయి. కానీ వీటితో పాటు మరో కీలకమైన విషయం ఒకటి ఉంది. అదే టారిఫ్‌లు. ఈ సందర్భంగా డొనాదర్భంగా ల్డ్ ట్రంప్ మొన్నటి స్పీచ్‌లో చేసిన కామెంట్స్‌ని ఇక్కడ ఓసారి గుర్తు చేసుకోవాలి. "విదేశాల పైన టారిఫ్‌లు,ట్యాక్స్‌లు విధిస్తా. అమెరికన్స్‌ని ప్రపంచంలోనే రిచ్‌గా మార్చేస్తా" అని చాలా స్పెషల్‌గా చెప్పారు ట్రంప్. ఇదిగో ఈ స్టేట్‌మెంట్ చుట్టూనే తిరుగుతున్నాయి..చర్చలన్నీ. మరో కీలకమైన విషయం ఏంటంటే..ఫిబ్రవరి 1వ తేదీ నుంచి మెక్సికోతో పాటు కెనడాపై 25% టారిఫ్‌లు విధించేందుకు సిద్ధమవుతున్నారు ట్రంప్. సో..ట్రంప్ 2.0లో ముందుగా ఆ ప్రభావాన్ని ఎదుర్కొనేది ఈ రెండు దేశాలే.

# ఢిల్లీ యువతకు ఉపాధిపై హామీనిస్తూ కేజ్రీవాల్

న్యూఢిల్లీ : యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే తన లక్ష్యమని మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఢిల్లీలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు తమ బృందం ఓ ప్రణాళికను రూపొందిస్తుందన్నారు. ఈ మేరకు కేజ్రీవాల్ ఓ వీడియోను విడుదల చేశారు.పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం రెండేళ్లలో 48 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు చెప్పారు. మూడు లక్షలకు పైగా ప్రైవేటు రంగ ఉద్యోగాలను కల్పించామన్నారు. ఉపాధిని ఎలా సృష్టించాలో తమకు తెలుసన్నారు. ప్రజల మద్దతుతో మళ్లీ అధికారంలోకి వస్తే ఐదేళ్లలో ఢిల్లీలో నిరుద్యోగ సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.

# ఎవరెస్ట్ అధిరోహకులకు షాక్.. ఫీజు పెంచేసిన నేపాల్ సర్కార్

మొదటి పేజి తరువాయి

మార్చి నుంచి మే నెల మధ్య ఎవరెస్ట్ పర్వతాన్ని.. దక్షిణ వైపు నుంచి ఎక్కే పర్వతారోహకులకు ఫీజును 11 వేల డాలర్ల నుంచి 15 వేల డాలర్ల(సుమారు రూ.13 లక్షలు)కు పెంచినట్లు టూరిజం బోర్డు డైరెక్టర్ హారతి న్యుపేన్ తెలిపారు. ఇదే పర్వతాన్ని సెప్టెంబర్ నుంచి నవంబర్ మధ్యలో ఎక్కేవారికి ఫీజును 5500 డాలర్ల నుంచి 7500 డాలర్లకు పెంచారు. డిసెంబర్ నుంచి ఫిబ్రవరి మధ్య శీతాకాలంతో పాటు జూన్ నుంచి ఆగస్టు మధ్య వానాకాలంలో ఎక్కేవారి ఫీజును 2750 డాలర్ల నుంచి 3750 డాలర్లకు పెంచారు. ఎవరెస్ట్ అధిరోహకుల ఫీజు అంశంపై నేపాల్ కాబినెట్ లో ఆమోదం దక్కింది. కానీ దీనిపై అధికారిక ప్రకటన వెలుబడాల్సి ఉన్నది. 2025, సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి కొత్త ఫీజు అమలులోకి రానున్నది.

# చెక్ బౌన్స్ కేసుపై క్లారిటీ ఇచ్చిన రామ్ గోపాల్ వర్మ

హైదరాబాద్ : చెక్ బౌన్స్ కేసులో వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ముంబయి అంధేరీ మేజిస్ట్రేట్ కోర్టు 3 నెలల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే. అలాగే ఆర్జీవీపై నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను కూడా జారీ చేసింది. అయితే, ఈ కేసుకు సంబంధించి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వర్మ స్పందించారు. "నా మీద అంధేరి కోర్టు విధించిన శిక్షకు సంబంధించి నేను క్లారిటీ ఇవ్వాలి అనుకుంటున్నాను. ఇది 7 ఏళ్ల క్రితం నాటి విషయం. ఇది నా మాజీ ఉద్యోగికి సంబంధించిన రూ. 2.38 లక్షల చెక్ బౌన్స్ కేసు. దీనిపై నా న్యాయవాదులు కోర్టుకు హాజరవుతున్నారు. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉన్నందున దీని గురించి ఇంతకు మించి నేను ఏమీ చెప్పలేను" అంటూ ఆర్జీవీ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. కాగా, చెక్ బౌన్స్ కేసులో ఆర్జీవీకి మూడు నెలల జైలు శిక్ష విధించిన న్యాయస్థానం... మూడు నెలల్లోగా ఫిర్యాదుదారుడికి రూ. 3.72 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించింది. అలా చేయని పక్షంలో మరో 3 నెలలు సాధారణ జైలు శిక్ష విధిస్తామని కోర్టు పేర్కొంది. 2018లో మహేష్ చంద్ర అనే వ్యక్తి వేసిన ఈ చెక్ బౌన్స్ కేసులో భాగంగా కోర్టు నేడు ఈ విధంగా తీర్పునిచ్చింది. గత ఏడేళ్లుగా కోర్టులో వాదనలు జరుగుతూనే ఉన్నాయని, వర్మ మాత్రం ఏనాడూ కోర్టులో హాజరు కాలేదని సమాచారం. దాంతో ఆగ్రహించిన ధర్మాసనం ఆయనకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి ఇలా తీర్పుని ఇచ్చింది.

# పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు

అమరావతి : ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈరోజు పోలవరం ప్రాజెక్ట్ పనులను పరిశీలించారు. ఇటీవల ప్రారంభమైన డయాఫ్రమ్ వాల్ పనులను పరిశీలించారు. యంత్రాల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. పక్కనే ఉన్న ప్రయోగశాలను సందర్శించి ప్యానల్ తవ్వకాల్లో వస్తున్న మెటీరియల్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... పోలవరం నిర్వాసితుల అకౌంట్లలోకి ఇటీవల వెయ్యి కోట్లు జమ చేశామని తెలిపారు. మూడు కట్టర్ల ద్వారా డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఫిబ్రవరి 1 నుంచి రెండో కట్టరు పని చేస్తుందని... మూడో కట్టరు ఏప్రిల్ నాటికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. వెయ్యి కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని చేపట్టామని అన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు.

# సింగపూర్ కాన్సుల్ జనరల్ తో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశం

మొదటి పేజి తరువాయి



పవన్ తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరుదేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు, ప్రజల సహకార, సంయుక్త అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ భేటీపై సింగపూర్ దౌత్య కార్యాలయం కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. విజయవాడలో ఘనమైన ఆతిథ్యం ఇచ్చినందుకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని పేర్కొంది. సింగపూర్-ఆంధ్రప్రదేశ్ మధ్య సుదీర్ఘ మైత్రి ఉందని వెల్లడించింది. ఏపీ-సింగపూర్ సంబంధాల బలోపేతం దిశగా ఈ సమావేశం జరగడం అభినందనీయమని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ నేతాజీ అడుగుజాడల్లో నడవాలి

మొదటి పేజి తరువాయి






ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని సూచించారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని దేశవ్యాప్తంగా పరాక్రమ్ దివస్‌గా కూడా పిలుస్తారు. భారతదేశ స్వాతంత్ర్యానికి ముఖ్యమైన కృషి చేసిన సుభాష్ చంద్రబోస్ జీవితం, వారసత్వం వేడుకగా దీనిని జరుపుకుంటారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా, దేశం మొత్తం ఆయనను గౌరవప్రదంగా స్మరించుకుంటుంది. నేతాజీకి గౌరవపూర్వకంగా నివాళులర్పిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. నేతాజీని స్మరించుకుంటూ ప్రధాన మంత్రి, "ఆయన ఎప్పుడూ సుఖవంతమైన జీవితంలో చిక్కుకోలేదు. అదేవిధంగా, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడానికి మనమందరం మన సౌకర్యాల నుండి బయటపడాలి. ప్రపంచ స్థాయిలో మనల్ని మనం అత్యుత్తమంగా తీర్చిదిద్దుకోవాలి. దేశప్రజలు శ్రేష్ఠతను ఎన్నుకోవాలి. పాండిత్యంపై దృష్టి పెట్టాలి. దేశంలోని స్వరాజ్య సాధన కోసం బోస్ పూర్తిగా దృష్టి కేంద్రీకరించారని, ఇందుకోసం వివిధ వర్గాల ప్రజలు ఆయనతో ఐక్యమయ్యారని చెప్పారు. ఇప్పుడు మనం అభివృద్ధి చెందిన భారతదేశం కోసం ఐక్యంగా ఉండాలని ప్రధాని మోదీ దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. భారతదేశ ఐక్యత కోసం ప్రజలు బోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని నరేంద్ర మోదీ అన్నారు. దేశాన్ని నిర్వీర్యం చేసి ఐక్యతను విచ్ఛిన్నం చేయాలనుకునే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. తొలిసారిగా త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన నేల అండమాన్. ఇక్కడే తొలిసారి నేతాజీ త్రివర్ణ పతాకం ఎగరేశారని తెలిపారు ప్రధాని మోదీ. ఇవాళ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా..పరాక్రమ్ దివస్‌గా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా అండమాన్ దీవులకు బోస్ పేరు పెట్టడం, ఇండియా గేట్ వద్ద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం, ఆయన జయంతిని 'పరాక్రమ్ దివస్'గా జరుపుకోవడం తదితర కార్యక్రమాలను ఆయన ప్రభుత్వ హయాంలో ప్రధాని ప్రస్తావించారు. భారతదేశ వారసత్వం గురించి బోస్ గర్వపడుతున్నారని ఆయన అన్నారు.నేతాజీ జయంతి సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలో వివిధ పాఠశాలలకు చెంది విద్యార్థులతో ప్రధాని మోదీ ముచ్చటించారు. నేతాజీ గొప్పతనం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ నేతాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు.

## ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా దావోస్ పర్యటన...
# తిరుగుప్రయాణమైన చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్‌ను, ఏపీ బ్రాండ్ ను ముఖ్యమంత్రి ప్రమోట్ చేశారు. దావోస్ పర్యటన ముగిసిన అనంతరం సీఎం చంద్రబాబు బృందం దావోస్ నుంచి జ్యూరిచ్ కు రోడ్డు మార్గంలో చేరుకున్నారు. అక్కడి నుంచి బయల్దేరి ఈ రోజు అర్ధరాత్రి తరువాత సీఎం ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రి లోకేశ్ మరో రోజు అదనంగా దావోస్ లో ఉండనున్నారు. ఈ రోజు మరికొంత మంది పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్న లోకేశ్.... తిరుగుప్రయాణం అవుతారు..

పర్యటన మొదటి రోజు...

వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు తొలిరోజు పర్యటనలో ముందుగా జ్యూరిచ్‌లోని హిల్టన్ హొటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మృధుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మాస్యూటికల్స్, మెడికల్ డివైజ్‌లు, టెక్నికల్ టెక్స్‌టైల్స్, రైల్ కాంపోనెంట్ వంటి తయారీ రంగంలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీ, స్విట్జర్లాండ్ యూనివర్సిటీలు.. ఏపీలో ఏర్పాటు చేస్తున్న స్కిల్లింగ్, ఏఐ యూనివర్సిటీకి కలిసి పనిచేసేలా చూడాలని మృధుల్ కుమార్‌కు చెప్పారు.

పర్యటన రెండవ రోజు...

పర్యటన రెండో రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు.. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ప్రత్యేక సెషన్‌లో గ్రీన్ ఇండస్ట్రియలైజేషన్‌పై ప్రసంగించారు. స్వర్ణాంధ్ర %-% 2047 విజన్ రోడ్‌మ్యాప్‌లో భాగంగా రాష్ట్రంలో అమలు చేస్తున్న పది మార్గదర్శక సూత్రాలను ముఖ్యమంత్రి వివరించారు. భవిష్యత్ నాయకులను సిద్ధం చేయడానికి అమరావతిలో ఏర్పాటు చేయబోయే గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ ఉపయోగ పడుతుందని చెప్పారు. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు గ్లోబల్ హబ్‌గా మార్చడానికి కృషి చేస్తున్నట్టు తన ప్రసంగంలో చెప్పారు.

పర్యటన మూడవ రోజు...

గూగుల్ క్లౌడ్: సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ విశాఖలో డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్‌ను కోరారు. గూగుల్ క్లౌడ్ తన సర్వర్ సప్లై చైన్ అనుసంధానించేలా తయారీ యూనిట్‌ను ఏపీలో నెలకొల్పాలని థామస్ కురియన్‌కు ముఖ్యమంత్రి సూచించారు. సర్వర్ నిర్వహణ సేవల విషయంలో ఏపీని ప్రధాన కేంద్రంగా చేసుకోవాలని అన్నారు. పెట్రోనాస్: మలేషియాకు చెందిన ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కంపెనీ పెట్రోనాస్ ప్రెసిడెంట్, గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముహమ్మద్ తౌఫిక్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న పెట్రోనాస్ కాకినాడ ప్లాంటులో రూ. 13,000 కోట్ల నుంచి రూ. 15,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. పెట్రోకెమికల్ హబ్‌గా అవతరిస్తున్న మూలపేటలోనూ, అలాగే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌లోనూ భాగస్వామి కావాలని ముహమ్మద్ తౌఫిక్‌ను కోరారు. పెప్సీకో: ప్రపంచంలో రెండో అతిపెద్ద ఫుడ్ బెవరేజెస్‌గా ఉన్న పెప్సీకో ఇంటర్నేషనల్ బెవరేజస్ సీఈవో యూజీన్ విల్లెంసెన్, పెప్సీకో ఫౌండేషన్ చైర్మన్ స్టీఫెన్ కెహోతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. విశాఖపట్నాన్ని గ్లోబల్ డెలివరీ సెంటర్‌గా చేసుకుని పెప్సీకో డిజిటల్ హబ్‌ను ఏర్పాటు చేయవచ్చని ముఖ్యమంత్రి సూచించారు. గ్లోబల్ బిజినెస్ సర్వీస్ సెంటర్‌ను విశాఖకు విస్తరించాల్సిందిగా కోరారు. బహ్రెయిన్ ప్రతినిధులు: బహ్రెయిన్ ప్రైమ్ మినిస్టర్ కార్యాలయం ప్రతినిధి హమద్ అల్ మహ్మీద్, ముంతాలకత్ సీఈవో అబ్దుల్లా బిన్ ఖలీఫా అల్ ఖలీఫాతోనూ ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలను వివరించారు.

బిల్‌గేట్స్‌తో భేటీ

ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య, ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ఫౌండర్ బిల్ గేట్స్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభ్యర్థించారు. ఆంధ్రప్రదేశ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్, డయాగ్నోస్టిక్స్ ప్రారంభించాలని, అలాగే ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు విషయంలో సూచనలు చేయాలని కోరారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ విజయవంతంగా అమలు చేస్తున్న హెల్త్ డ్యాష్‌బోర్డ్‌లు, సామాజిక కార్యక్రమాలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. హిందుస్థాన్ యూనిలీవర్: ఫుడ్, హోమ్ కేర్, బ్యూటీ, పర్సనల్ కేర్ సంబంధిత ఉత్పత్తులకు పేరున్న సంస్థ యూనిలీవర్ చీఫ్ సప్లై చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. ఏపీలో రూ.330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయాలని భావిస్తున్న యూనిలీవర్‌ను బ్యూటీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు విశాఖపట్నం అనుకూలంగా ఉంటుందని సీఎం అన్నారు. రాష్ట్రంలో పెద్దఎత్తున వచ్చే వ్యవసాయ దిగుబడులను హిందుస్థాన్ యూనిలీవర్ వినయోగించుకోవచ్చని... ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ, హోమ్ కేర్ ఉత్పత్తుల తయారీకి రాష్ట్రం అనుకూలంగా ఉంటుందని చెప్పారు. సెన్మట్: వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్ (సెన్మట్) హెడ్ రాబర్టో బోకాతో సమావేశమైన ముఖ్యమంత్రి.. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్, సోలార్ మాన్యుఫాక్చరింగ్ వంటి రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ కంపెనీల పెట్టుబడులు తరలివచ్చేలా సెన్మట్ సహకారం అందించాలని కోరారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ – స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు డబ్ల్యూఈఎఫ్ మద్దతివ్వాలని అభ్యర్థించారు.

డీపీ వరల్డ్: ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు ముందుకురావాలని ప్రపంచంలో కంటైనర్ టెర్మినల్‌లో ప్రతిష్ఠాత్మక సంస్థ డీపీ వరల్డ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. డీపీ వరల్డ్ సెంట్రల్ ఏసియా, ఆఫ్రికా మేనేజింగ్ డైరెక్టర్ రిజ్వాన్ సూమర్‌తో ఈ మేరకు చర్చలు జరిపారు. కాకినాడ, కృష్ణపట్నం, మూలపేటలో స్మార్ట్ కంటైనర్ టెర్మినల్ ఏర్పాటుకు అవకాశం ఉందన్నారు.

పర్యటన నాలుగవ రోజు

తిరుగు ప్రయాణం వేళ కూడా చంద్రబాబు వరుస బేటీలు నిర్వహించారు. దావోస్ నుంచి రాష్ట్రానికి తిరిగి వచ్చే ముందుక్షణం వరకు ముఖ్యమంత్రి వివిధ సంస్థల అధిపతులు, వివిధ రంగాల ప్రముఖులతో సమావేశమై రాష్ట్రాభివృద్ధి కోసం వారితో చర్చలు జరుపుతూనే ఉన్నారు. ప్రఖ్యాత స్విస్ వ్యవస్థాపకుడు, పర్యావరణవేత్త, చె హోల్డింగ్స్ వైస్-ఛైర్మన్ ఆండ్రే హాఫ్‌మన్‌తో భేటీ అయ్యారు. అలాగే యూఎన్‌డీపీ అధిపతి అచిమ్ స్టెయినర్, సీఎన్ఎన్ బెకీ ఆండర్సన్‌తోనూ చర్చించారు.

# ఐటీ ఇండస్ట్రీలో ఉండాలంటే నిజమైన ప్రతిభ.. అంకితభావం అవసరం.. సీఎం రేవంత్‌కు కేటీఆర్ కౌంటర్

మొదటి పేజి తరువాయి



ఐటీ పరిశ్రమలో ఉండా లంటే నిజమైన ప్రతిభ, విద్య, అంకిత భావం చాలా అవసరం. కానీ సంచుల కొద్ది డబ్బులతో ఎమ్మెల్యే లను కొన డానికి, ఢిల్లీ బాసులకు డబ్బులు పంపించ డానికి ఇవేమీ అవసరం లేదు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఐటీ ఉద్యోగులు ఎంతో కష్టపడి వారి జీవనో పాధిని పొందు తున్నారు. ఐటీ, ఐటీ అనుబంధ సంస్థల్లో ఉన్న నా అక్కా చెల్లెళ్లకు, అన్నాదమ్ముళ్లకు సలాం. మీ మేధస్సు, అవిశ్రాంత శ్రమే ఆధునిక సాంకేతిక ప్రపంచానికి వెన్నెముక. మీరు లేకుంటే ప్రగతి రథచక్రాలు ఆగిపోతాయి. మీ విద్యార్హతలకు, మీ నిబద్ధతకు కొందరు యాక్సిడెంటల్ రాజకీయ నాయకులు సరితూగరు. అలాంటి వాళ్లు ప్రవేశపెట్టే అనాలోచిత విధానాలకు మనం భారీ మూల్యం చెల్లించుకుంటున్నాం. నా విద్యార్హతలు, నా ఉద్యోగ అనుభవం, ఐటీలో నా నేపథ్యం.. ముఖ్యంగా ఐటీ రంగంలో ఉన్న ఉద్యోగులు నాకు ఎప్పటికీ గర్వకారణం.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## దావోస్ లో తెలంగాణ ప్రభుత్వం సూపర్ సక్సెస్...
# రికార్డు స్థాయిలో ఒప్పందాలు!

మొదటి పేజి తరువాయి

తెలంగాణకు రూ. 40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఈ ఏడాది పెట్టుబడులు మూడింతలు పెరగడం గమనార్హం. ఈ ఏడాది రేవంత్ నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం అంచనాలకు మించి సక్సెస్ అయింది. ఈ సాయంత్రం వీరంతా దావోస్ పర్యటనను ముగించుకుని హైదరాబాద్ కు తిరుగుపయనం కానున్నారు. రేపు వీరు హైదరాబాద్ కు చేరుకుంటారు.

తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్న సంస్థలు ఇవే: –

అమెజాన్ వెబ్ సర్వీసెస్: ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లు – రూ. 60 వేల కోట్ల పెట్టుబడులు. జేఎస్ డబ్ల్యూ – ఏఐ డేటా సెంటర్ – రూ. 800 కోట్లు.కంట్రోల్ ఎస్: ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ – రూ. 10 వేల కోట్లు. సన్ పెట్రో కెమికల్స్: సోలార్ ప్రాజెక్టులు, భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు – రూ. 45,500 కోట్ల పెట్టుబడులు.మేఘా ఇంజినీరింగ్: పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్రాజెక్టు, వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్ నెస్ రిసార్ట్ – రూ. 15 వేల కోట్లు.స్కైరూట్ ఏరో స్పేస్: ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, టెస్టింగ్ యూనిట్ – రూ. 500 కోట్లు.వీటితో పాటు ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, యూనిలీవర్ కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టనున్నాయి.పెట్టుబడుల సాధనలో దూసుకుపోతోంది తెలంగాణ రాష్ట్రం. దావోస్ వేదికగా తెలంగాణకు పెట్టుబడుల వరద పారుతోంది. దావోస్, సింగపూర్ డీల్స్‌తో సుమారు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయి. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం దావోస్ వేదికపై మరో భారీ విజయాన్ని నమోదు చేసింది. ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో భాగంగా, అమెజాన్ వెబ్ సర్వీసెస్ కంపెనీతో రూ.60,000 కోట్ల పెట్టుబడి ఒప్పందం కుదిరింది. ఈ పెట్టుబడితో హైదరాబాద్‌ను దేశంలోనే డేటా సెంటర్ల ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయాలని అమెజాన్ లక్ష్యంగా పెట్టుకుంది. దావోస్‌లో తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు అమెజాన్ వెబ్ సర్వీసెస్ గ్లోబల్ పబ్లిక్ పాలసీ వైస్ ప్రెసిడెంట్ మైఖేల్ పుంకెతో సమావేశమయ్యారు. ఈ చర్చల అనంతరం, భారీ పెట్టుబడుల ప్రణాళికను ప్రకటించారు. అమెజాన్ ఇప్పటికే 2030 నాటికి తెలంగాణలో 4.4 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో మూడు డేటా సెంటర్లను అభివృద్ధి చేసిన ఈ సంస్థ, అవి విజయవంతంగా నిర్వహణలో ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా ప్రకటించిన రూ.60,000 కోట్ల పెట్టుబడి ప్రణాళిక డేటా సెంటర్ల విస్తరణలో మరింత ముందడుగు వేయనుంది. ఈ డేటా సెంటర్లు ఆధునిక అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్లౌడ్ సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దేశీయ, అంతర్జాతీయ సంస్థలకు ఈ సదుపాయాలు అవసరాలను తీర్చడంలో మద్దతు అందిస్తాయి. అమెజాన్ విస్తరణకు అవసరమైన భూమిని కేటాయించాలని సంస్థ ప్రభుత్వం ముందుపెట్టగా, తెలంగాణ ప్రభుత్వం దీనికి తక్షణమే అంగీకారం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, అమెజాన్ వంటి దిగ్గజ కంపెనీలు ఇలాంటి భారీ పెట్టుబడులకు ముందుకు రావడం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రగతిశీల నిర్ణయాలకు నిదర్శనం. ఈ ఒప్పందం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మేలుకొలుపుగా మారనుంది" అని తెలిపారు. ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రస్తుతం డేటా సెంటర్ల ప్రధాన కేంద్రంగా మారుతోంది. ఈ ఒప్పందం తెలంగాణ ఐటీ రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనుంది అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అందిస్తున్న మద్దతు, సమర్థవంతమైన పాలన విధానాలు రాష్ట్రాన్ని ఐటీ రంగంలో అగ్రగామిగా నిలిపే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయి.

# సీతక్క సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఎంపిక చేసేందుకు ఈ గ్రామసభలు నిర్వహిస్తున్నారు. అయితే, పలు చోట్ల నిరసనలు ఎదురయ్యాయి. ప్రజా ప్రతినిధులు, అధికారుల నిలదీత పరిణామాలతో ఆందోళనలు సైతం జరిగాయి. దీనిపై ప్రభుత్వంలోని కీలక మంత్రి సీతక్క క్లారిటీ ఇచ్చారు. తాజాగా సచివాలయంలో సీతక్క ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ, గ్రామసభల్లోని ఆందోళనలపై స్పందించారు. గ్రామ సభల్లోనే అర్హులని గుర్తిస్తున్నామని తెలిపిన సీతక్క...పదేళ్ల తర్వాత గ్రామ సభలు కాబట్టి ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. గతంలో ఎంఎల్ఏలు చెప్పిన వాళ్ళకే పథకాలు వచ్చేవని, ఫామ్ హౌస్ లో, ఎమ్మెల్యేలు ఇండ్లలో కూర్చొని లబ్ధిదారులను ఎంపిక చేశారని సీతక్క మండిపడ్డారు. తమ ప్రజా ప్రభుత్వం లో గ్రామ సభల్లోనే ప్రజల సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని వివరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా లబ్ధిదారులను గుర్తిస్తుంటే కావాలని బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఓట్లప్పుడే పథకాలు అరకొరగా ఇచ్చేవారని మండిపడ్డ సీతక్క ప్రజా అవసరాలు, ఆర్థిక వనరుల ను బట్టి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. పదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదు..అందుకే ఉద్దేశ పూర్వకంగా బీఆర్ఎస్ గొడవలు సృష్టిస్తుందని మండిపడ్డారు. ఈ సందర్భంగా నిరసనలపై సీతక్క క్లారిటీ ఇచ్చారు. మంగళవారం మొత్తం 3410 గ్రామాల్లో గ్రామసభలు జరిగాయని సీతక్క పేర్కొంటూ కేవలం 142 గ్రామాల్లోని ఆందోళనలు జరిగాయని స్వయంగా బీఆర్ఎస్ పత్రికలోనే చెప్పారని సీతక్క పేర్కొన్నారు. బీర్ఎస్ పత్రిక ప్రకారం చూసినా... కేవలం నాలుగు శాతం గ్రామాల్లోనే కొంత గొడవ జరిగిందని అంటే 96% గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో గ్రామసభలు జరిగినట్టు స్పష్టమవుతుంది సీతక్క వివరించారు. ఈ గొడవలు కూడా బీఆర్ఎస్ వాళ్ళు ఉద్దేశ పూర్వకంగా చేశారని సీతక్క మండిపడ్డారు. %టూశ్రీంశీ =ఘుఎ% – నా కొడుకుపై కుట్ర.. టీమ్ ఇండియా క్రికెటర్ తండ్రి సంచలన ఆరోపణలు లబ్దిదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీతక్క భరోసా ఇచ్చారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇతర పథకాలు ఇస్తామని ఎ ఒక్క అర్హుడు నష్టపోకుండా ప్రజాపాలన దరఖాస్తులు తీసుకున్నామని, గ్రామ సభల్లో కూడా దరఖాస్తులు తీసుకుంటున్నామని వివరించారు. కేసీఆర్, కేటీఆర్ మాటలు నమ్మి కొందరు ఆర్థిక సామాజిక రాజకీయ కుల సమగ్ర ఇంటిటి సర్వేలో పాల్గొనలేదని, ఇప్పుడు వాళ్ళకి పథకాలు రావనే ఆందోళన ఉందని సీతక్క తెలిపారు. మంచిని తమ ఖాతాల్లో, చెడును మంది ఖాతాల్లో వేయడం బీఆర్ఎస్ కు అలవాటు అని సీతక్క మండిపడ్డారు.

## ఢిల్లీలో ఎన్నికల ప్రచార జోరు.. ప్రధాని మోదీ క్యాంపెయిన్ ఎప్పుడంటే..?

న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండడంతో అన్ని పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. ఓటర్లను ఆకట్టుకునేలా వడివడిగా అడుగులు వేస్తున్నాయి. ఢిల్లీలో ప్రతి వర్గాన్ని ఆకట్టుకోవడానికి మూడు పార్టీలు పోటీ పడుతున్నాయి. ఇప్పటికే బీజేపీ, ఆప్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం పీక్స్‌కు చేరింది. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పైచేయి చేసేందుకు కమలనాథులు వ్యూహాలు రచిస్తున్నారు. రిపబ్లిక్ డే తర్వాత బీజేపీ ఎన్నికల ప్రచారం మరింత జోరందుకోనుంది. ప్రధాని నరేంద్ర మోదీతో పాటు ఆ పార్టీ స్టార్ క్యాంపెయినర్లు %-% కేంద్ర మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు దేశ రాజధానిలో ఎన్నికల ప్రచారం చేయనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ కనీసం మూడు ఎన్నికల సభల్లో పాల్గొనే అవకాశమున్నట్లు తెలుస్తోంది. జనవరి 29, 31, ఫిబ్రవరి 2న దేశ రాజధానిలోని వివిధ ప్రాంతాల్లో జరిగే ఎన్నికల సభల్లో ప్రధాని మోదీ పాల్గొంటారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. అటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ 15 ఎన్నికల సభల్లో ప్రసంగిస్తారని తెలుస్తోంది. అటు జేపీ నడ్డా కూడా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో పలు ఎన్నికల ర్యాలీల్లో పాల్గొని ప్రసంగిస్తారు. ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీలోని మొత్తం 70 స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కిస్తారు. ఫిబ్రవరి 10 నాటికి ఎన్నికల ప్రక్రియ ముగించాలని %జజుజ% నిర్ణయించింది. ఢిల్లీలో 1.55 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని సీఈసీ ప్రకటించింది. ఢిల్లీలో 13,033 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తారు. 70 అసెంబ్లీ స్థానాల్లో మొత్తం 699 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అత్యధికంగా అర్వింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 23 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో అన్ని పార్టీల నేతలు ప్రచారంలో దూకుడు పెంచారు.

మూడు పార్టీల మధ్య హోరాహోరీ..:-

నాలుగోసారి విజయం కోసం ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే బీజేపీ కూడా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అధికార ఆమ్ ఆద్మీ పార్టీకి చెక్ పెట్టి ఢిల్లీలో ఎలాగైనా పాగా వేయాలని బీజేపీ ప్రయత్నిస్తోంది. ఈసారి ఢిల్లీలో సత్తా చాటాలని కాంగ్రెస్ చూస్తోంది. అయితే ఇండి కూటమిలోని కీలక పార్టీలు కాంగ్రెస్‌ను కాదని ఆప్‌కు మద్దతుగా నిలుస్తుండడంతో ఈ ఎన్నికలు కాంగ్రెస్‌కు అగ్నిపరీక్షగా మారాయి. బీజేపీ, ఆప్, కాంగ్రెస్ పార్టీల పోటాపోటీ

## మరణం లేని అమరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : స్వాతంత్ర్య పోరాటం అహింసా మార్గంలోనే కాదు స్వాతంత్ర్య సాధనకు వీర మార్గంలోనూ ఆంగ్లేయులపై పోరాడుదామని పిలుపునిచ్చి, స్వాతంత్ర్య సమరుల్లో ఉత్సాహాన్ని నింపి సాయుధబాటలో బ్రిటిష్ వారిని ధీటుగా ఎదుర్కొని భావితరాల హృదయాలలో దేశభక్తిని పెంపొందించిన మహోన్నత యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ మరణం లేని అమరుడని పలువురు వక్తలు కొనియాడారు. నేతాజీ 128వ జయంతి వేడుకలను మండల కేంద్రమైన రెంటచింతల లోని సుబ్బన్న తోటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మెయిన్ రోడ్డు



పక్కన నేతాజీ విగ్రహం వద్ద గురువారం ఘనంగా నిర్వహించి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ అన్నారు. స్వతంత్ర భారతావని కోసం ఆయన చేసిన పోరాటం అసామాన్యమని కీర్తించారు. దేశ స్వాతంత్ర్యం కోసం నిస్వార్థంగా కృషి చేసిన నేతాజీని ఆదర్శంగా తీసుకొని భారతదేశ సమగ్రత, ఐక్యతలను కాపాడడానికి ఎప్పుడూ ముందుండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. నేతాజీ జన్మదినాన్ని'పరాక్రమ దివస్' గా జరుపుకుంటున్న నేటి సమయంలో నేతాజీని స్ఫూర్తిగా తీసుకుని తమ సామర్థ్యాలతో, నైపుణ్యాలతో భారతదేశ అభివృద్ధిలో ప్రధాన భూమిక కావాలన్నారు. 'అన్యాయం, తప్పుతో రాజీ పడటమే అత్యంత ఘోరమైన నేరమని మర్చిపోవద్దు' అని నేతాజీ తెలిపిన మాటలు నిత్యజీవితంలో మనం ఆచరించడమే నేతాజీ కి మనం ఇచ్చే ఘన నివాళిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ ప్రచార సేవకులు ఓరుగంటి మారుతీ శర్మ, ఉపాధ్యాయులు చిన్నమ్మ, నాగేశ్వరరావు నాయక్, ప్రతాప్, రాజు, కన్నెగంటి హనుమంతు సేవా సంఘం నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాసరావు, నాళం బాబు, కాంగ్రెస్ నాయకులు కర్నాటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కార్యకర్తలకు ఉత్సాహం, మరింత ధైర్యం వచ్చిందని టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక తెదేపా కార్యాలయంలో నిర్వహించిన లోకేష్ జన్మదిన వేడుకలలో పలువురు తెదేపా నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొంటు సుమంత్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు మూలి రాజారెడ్డి, నేత బోడపాటి రామకృష్ణ మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పొందడం ద్వారా పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషించారన్నారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజాభిమానాన్ని చూరగొంటున్న యువ నాయకుడు లోకేష్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసే విధంగా భగవంతుడు ఆయనకు ఆశీస్సులు అందించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో తుమ్మా జోజిరెడ్డి, రాజ్ కుమార్, మారాసు శ్రీనివాసరావు,అప్పయ్య, షేక్ బుజ్జి, దుగ్గింపూడి ఇన్నారెడ్డి, రవి కిరణ్ రెడ్డి, దానయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నంపేటలో ఉచితపశు ఆరోగ్య శిబిరం



నూజివీడు, (శుభోదయం న్యూస్) జనవరి 23: ఏలూరు జిల్లా చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలో మండల పశు వైద్యాధికారి. శివ నాగేంద్రబాబుగారి అధ్యక్షతన, ఉచితపశు ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గొర్రెలు మేకలు 680. ఆవులు గేదెలు దూడలు 410 కోళ్లు 800 లకి నట్టల నివారణ టాబ్లెట్స్ ఇవ్వడం జరిగింది. 18 గేదెలకి సూడి పరీక్ష చేయడం జరిగింది. అనంతరం డాక్టర్ శివ నాగేంద్రబాబు మాట్లాడుతూ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం. పాడి రైతులకు, మేకలు గొర్రెల కోళు రైతులకు ఎంతో ఉపయోగకర మనీ ప్రతి ఒక్కరూ ఈ ఉచిత పశు వైద్య శిబిరాలని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంపేట పంచాయతీ కార్యదర్శి, సిహెచ్ పార్థసారథి. మండల పశు వైద్య సిబ్బంది. పోలవరం ఎల్ ఎస్ ఏ, రమేష్ బాబు. చనుబండ ఎల్ ఎస్ ఏ, పవన్ కుమారి. పశు వైద్య సహాయకులు. బి ప్రసన్న సాయికుమార్. మరియు ఇతర పశువైద్య సిబ్బంది. చిన్నంపేట. టిడిపి కార్యకర్త కొమ్ము సృజన రావు. చింత వెంకటేశ్వరరావు. పాడి రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### నారా లోకేష్ కు జన్మదిన
### శుభాకాంక్షలు తెలిపిన సాగునీటి సంఘం అధ్యక్షులు పాలపర్తి



ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్): రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, యువగలం సృష్టికర్త, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పామూరు పట్టణంలోని టిడిపి కార్యాలయము నందు ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి టిడిపి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పామూరు నీటి సంఘం అధ్యక్షులు సీనియర్ టిడిపి నాయకులు పాలపర్తి రమణయ్య. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చిన్న తప్పు కుటుంబాలను ఛిద్రం చేస్తుంది

### భార్యాబిడ్డలను రోడ్డున పడవేస్తుంది
### బాధ్యత గుర్తెరిగి మెలగండి
### డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్, సిఐ యం భీమా నాయక్, ఎస్సై టి కిషోర్ బాబు




ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్) : ఒక చిన్న తప్పు మిమ్మల్నే కాకుండా మీకు ఎదురుగా వస్తున్న ఇతరుల కుటుంబాలను కూడా చిత్రం చేసి రోడ్డున పడేటట్లు చేస్తుందని కనిగిరి డిఎస్ పి పి సాయి ఈశ్వర్ యశ్వంత్, పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు లు అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ భీమా నాయక్ ఆధ్వర్యంలో పామూరు మండలంలోని వివిధ రకాల వాహన దారులు, డ్రైవర్లు, యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్.

### డి ఎస్ పి సాయి ఈశ్వర్ యశ్వంత్ మాట్లాడుతూ

తలకు హెల్మెట్ లేకుండా, మొబైల్ ఫోన్ చెవి దగ్గర పెట్టుకొని వేగంగా వాహనం నడిపితే గమ్యానికి ఐదు నిమిషాలు ముందుగా చేర




తారేమో కానీ, కనురెప్ప పాటు లో చిన్న ప్రమాదం జరిగితే భూమి మీదనే లేకుండా పోవడం జరుగుతుంది. వేగవంతమైన ప్రయాణానికి, కొంచెం నిదానంగా చేసే ప్రయాణానికి భూమికి ఆకాశానికి ఉన్నంత వ్యత్యాసం ఉంది. హెల్మెట్ లేని, మద్యం సేవించి మీరు నడిపే వాహనం ఎదురుగా వస్తున్న చట్టబద్ధమైన ప్రయాణం చేస్తున్న వారిని కూడా ,వారి భార్యా బిడ్డలను కూడా ఛిద్రం చేస్తుంది. ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు ఇతర వాహనాల డ్రైవర్లు తమ కుటుంబ సభ్యులను గుర్తుపెట్టుకుని, బాధ్యతగా వాహనాలు నడుపుతూ, సమాజానికి మంచి చేయడానికి ప్రయత్నం చేయాలని ఆయన కోరారు.

### సిఐ ఎం బీమా నాయక్ మాట్లాడుతూ

ఆటో డ్రైవర్లు ఇతర వాహనాల డ్రైవర్లు పోలీసులు చెప్తా ఉంటారు మనం వింటానే ఉంటాంలే అని అశ్రద్ధ చేస్తే ఏదో ఒక రోజు తగిన మూల్యం చెల్లిస్తారని ఆయన హెచ్చరించాడు. ఫైన్లు రాయడమే కాకుండా కేసులు కూడా నమోదు చేయడానికి వెనకడుగు వేయము అని అన్నారు. డి.ఎస్.పి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సమావేశంలో ఆయన సూచనలను తప్పకుండా పాటించాలని కోరారు.

### ఎస్సై టి కిషోర్ బాబు మాట్లాడుతూ

బాధ్యత మరిచి పోలీస్ అధికారుల సూచనలను పెడచెవిని పెట్టి ప్రవర్తిస్తే లాఠీలకు పని చెప్తాం, కేసులు నమోదు చేస్తాం అనేది ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన అన్నారు. పోలీసు అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటిస్తూ, మీ కుటుంబాలకు జీవన ఆధారమైన మీరు క్రమశిక్షణతో, బాధ్యతతో నడుచుకొని సమాజంలో మంచి వ్యక్తులుగా ఎదగాలి అని అన్నారు. మీరు మంచిగా సహకరిస్తే పోలీస్ అధికారులు మీకు అన్ని విధాల సహకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొమ్మలపాటి మాల్యాద్రి, పామూరు మండలంలోని ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, ఇతర వాహనాల డ్రైవర్లు, స్థానిక పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు



### పశు ఆరోగ్య శిబిరాలను పశుపోషకులు సద్వినియోగ పరుచుకోవాలి
### యారవ శ్రీనివాసులు ఏఎంసీ చైర్మన్ కనిగిరి





ప్రకాశం జిల్లా బ్యూరో– చంద్ర (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పశు పోషకులు, రైతులు సద్వినియోగపరచుకోవాలని కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు తెలిపారు. పశు ఆరోగ్య శిబిరం కార్యక్రమంలో భాగంగా కట్ట కింద పల్లి గ్రామంలో పశువైద్యులు సాయి ఆధ్వర్యంలో పశువులకు చికిత్స లు నిర్వహించి, మందులను ఏఎంసీ చైర్మన్ యారవ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు సాయి, వెంకట్ రెడ్డి, గ్రామస్తులు పశుపోషకులు పాల్గొన్నారు.

## తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన నారా లోకేష్ జన్మదిన వేడుకలు



ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణం లోని టిడిపి కార్యాలయం నందు పామూరు మండల తెలుగు యువత అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు ఆధ్వర్యంలో పువ్వాడి వెంకటేశ్వర్లు గారి అధ్యక్షతన స్థానిక టిడిపి నాయకుల ఆనందోత్సవాల మధ్య రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి , యువగళం సృష్టికర్త ,టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి నాయకులు మాట్లాడుతూ నారా లోకేష్ చిన్న వయసులోనే రాష్ట్ర బాధ్యతను, రాష్ట్ర అభివృద్ధిని చేపట్టాడని వారు అభినందించారు. తెలుగుదేశం పార్టీ కి జవసత్వాలు నింపి యువతను మేల్కొల్పి



తెలుగుదేశం పార్టీ భారీ విజయం సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించిన లోకేష్ అభినందనీయుడని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు తడికమల్ల సుబ్బారావు, పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు,బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, కొండిశెట్టి రమణయ్య, కోటిరెడ్డి, మెంటా నరసింహారావు, పందిటి హరీష్, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, యారవ సంజీవ ప్రసాద్ రెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, షేక్ షంషూర్, షేక్ గౌస్ బాషా, షేక్ హాజీ గౌస్,షేక్ కాజా రహమతుల్లా, కోడిగుంపల నాయబ్ రసూల్, ఉమ్మడిశెట్టి శ్రీను పలువురు టిడిపి నాయకులు బిజెపి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## మెంటాకి ఉప్పలపాటికి కేకులు తినిపిస్తున్న టిడిపి నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో– చంద్ర (శుభోదయం న్యూస్): రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 41 వ జన్మదిన వేడుకలు పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల నాయకత్వం ఆధ్వర్యంలో జన్మదినోత్సవ కేకు ను కట్ చేసి పార్టీ శ్రేణుకులు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు మెంటా నరసింహారావు, ఉప్పలపాటి హరిబాబు లకు కేకులు తినిపించి, నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు కార్యకర్తలు.

## ఎర్రగొండపాలెంలోని డాక్టర్ రవీంద్ర వైద్యశాలలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసిన రవీంద్ర డాక్టర్



ఎర్రగొండపాలెం, మండల రిపోర్ట్ – నారాయణ (శుభోదయం న్యూస్): రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా ఎర్రగొండపాలెంలో డాక్టర్ మన్నే రవీంద్ర ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెం లోని రవీంద్ర వైద్యశాలలో కేక్ కట్ చేసి నారా లోకేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఆంధ్ర రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకొచ్చి నాణ్యమైన విద్యను అందజేయడంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న వ్యక్తి నారా లోకేష్ ని కొనియాడారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజ మార్కెట్ యార్డు చైర్మన్ చేకూరి ఆంజనేయులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు జిలాని మాజీ మండల పార్టీ అధ్యక్షులు వడ్లమూడి లింగయ్య మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఓట్ల సీతయ్య మాజీ మండల పార్టీ అధ్యక్షులు వెన్న వెంకట్ రెడ్డి టిడిపి నాయకులు పోతిరెడ్డి రమణారెడ్డి నాగరాజు బచ్చయ్య బీసీ నాయకులు వెంకటేశ్వర్లు ఐదు మండలాల నాయకుడు పాల్గొన్నారు.

# నూరు శాతం "ఉత్తీర్ణత" మా లక్ష్యం!

ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ రమాదేవి వెల్లడి





టంగుటూరు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) : నూరు శాతం ఉత్తీర్ణత సాధించే క్రమంలో అహర్నిశల పాటుపడుతున్నట్లు టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సిహెచ్ రమాదేవి అన్నారు. గురువారం ఆమె 'శుభోదయం'తో మాట్లాడుతూ గత 2నెలల క్రితం ఆర్వో ప్లాంట్ను ప్రభుత్వం మంజూరు చేసిందని పరికరాలు కూడా అందుబాటులోకి వచ్చాయని కానీ నిర్మాణ క్రమంలో ఆగిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో దాతలు సహకరిస్తే అది సాధ్యమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తమ హైస్కూల్లో విద్యార్థుల శాతాన్ని మరింత పెంచాలన్న భావనతో టంగుటూరు పరిసర ప్రాంతాల్లో ఇంటింటికి క్యాంపెనింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం 3వ తరగతి నుండి10వ తరగతి వరకు 202 మంది విద్యార్థిని విద్యార్థులు విద్యనభ్యశిస్తున్నారని దాన్ని మరింత ఎక్కువగా పెంచాలన్నదే తమ లక్ష్యమన్నారు. ప్రస్తుతం ఈ ఏడాది 10వ తరగతిలో 31 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. గత వైభవాన్ని ప్రస్తావిస్తూ 2023-24 సంవత్సరలకు గాను 70% 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించామన్నారు. ఈ ఏడాది 100% ఉత్తీర్ణత సాధించేందుకు తమ ఉపాధ్యాయ సిబ్బంది అహర్నిశల కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇదిలా ఉండగా చుట్టూ ఉన్న ప్రహరీ గోడ పురాతనంగా ఉందని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు దాని మరమ్మత్తుల నిమిత్తం గోడ ఎత్తు పెంచే క్రమంలో దాతలు ముందుకు రావాలన్న ఆశా భావాన్ని ఆమె వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా డిజిటల్ విద్యా విధానాన్ని ఆంగ్ల బోధనతో తమ పాఠశాలలో అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాలను విద్యార్థిని విద్యార్థులు ముఖ్యంగా తల్లిదండ్రులు గమనించి ఈ అవకాశాలను ఉపయోగించుకోవాలని కోరుతున్నామన్నారు.

## ఆకుపాటికి కేకు తినిపిస్తున్న ఉప్పలపాటి, టిడిపి నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలు పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల నాయకత్వం ఆధ్వర్యంలో జన్మదినోత్సవ కేకు ను కట్ చేసి పార్టీ శ్రేణుకులు పంచిపెట్టారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ కి కేకులు తినిపించి, నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు ఉప్పలపాటి హరిబాబు, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు.

## నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ టిడిపి నాయకులు మల్లెబోయిన



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, యువగలం సృష్టికర్త, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పామూరు పట్టణంలోని టిడిపి కార్యాలయము నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి టిడిపి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తిరగలదిన్నె టిడిపి సీనియర్ నాయకులు మల్లె బోయిన బాల బ్రహ్మయ్య . ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆక్స్ ఫర్డ్ స్కూల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం




తనకల్లు (శుభోదయం న్యూస్) : ఈనెల 25వ తేదీ శనివారం ములకల చెరువులోని ఆక్స్ ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన వైదేహి హాస్పిటల్ వారు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారని పాఠశాల కరస్పాండెంట్ శ్రీవాణి సనత్ కుమార్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా కంటి, గుండె, క్యాన్సర్, కిడ్నీ, ఎముకలు, బిపి, ఫీవర్, ఊపిరితిత్తులు మరియు కాలేయం లాంటి ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా చెకప్ చేయబడును. ఈ వైద్య శిబిరం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 2.30 వరకు మాత్రమే ఉంటుంది కావున ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలు ఉపయోగించుకోవాలని, మరియు అవసరమైన వారికి ఈ సందేశాన్ని చేరవలసిందిగా తెలియజేస్తున్నాం. గతంలో మీరు చేయించుకున్న స్కానింగ్ రిపోర్ట్స్ ఉంటే తీసుకురావలెను. ఈ అవకాశాన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ సనత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించిన లంకచరణ్

నారా లోకేష్ పట్ల తన భక్తిని చాటుకున్న లంకచరణ్

ఆయురారోగ్యాలతో, ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని పూజలు



తాడేపల్లి, (శుభోదయం న్యూస్): మంగళగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బ్రాహ్మణ నాయకులు లంక చరణ్ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పలు దేవాలయాల్లో ఏకాదశి రుద్రాభిషేకం, మృత్యుంజయ, నవగ్రహ,రుద్ర పాశుపత హెూమాలు, గురువారం సందర్భంగా సాయిబాబా గుడిలో సహస్ర అష్టోత్తర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లంక చరణ్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుండి "ప్రజా దర్బార్" కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ వారికి ఇచ్చిన వాగ్దానాలను నిలపెట్టుకుంటున్న రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, మానవవనరులు అభివృద్ధి శాఖల మంత్రివర్యులు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని వారు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మరొకసారి లోకేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## .లోకేష్ పుట్టినరోజు పేదలకు ఆర్థిక సాయం అన్నదానం..........




ఒంగోలు, (శుభోదయం న్యూస్): టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్యా ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ జన్మదినోత్సవం సందర్భంగా సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్




ఆధ్వర్యంలో టీం ఎమ్మెల్యే బి ఎన్ ఆర్థిక సహకారంతో ఒంగోలు సంతపేట లోని శివం శరణాలయం నందు వృద్ధులు అనాధలు పేదల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న నలుగురు నిరుపేదలకు 30 వేల రూపాయలుఆర్థిక సాయం, పేద దివ్యాంగునికి మూడు చక్రాల సైకిల్ పంపిణీ. శివం నిత్య అన్నదాన వాహనం ద్వారా అనాధలకు యాచకులకు 300 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతుమన రాష్ట్ర మంత్రి యువ నేత లోకేష్ బాబు పుట్టినరోజు శివం పౌండేషన్ వ్యవస్థాపకులు




గొల్లపూడి శ్రీహరి పర్యవేక్షణలో ఎమ్మెల్యే బి ఎన్ గారి టీం ఆధ్వర్యంలో నిస్సాయిలైన పేదలకు వైద్య ఖర్చులకు కుటుంబ పోషణకు ఆర్థికంగా సహాయంతో పాటు దివ్యాంగునికి మూడు చక్రాల బండి అందించి పేదలకు అన్నదానం చేసి మానవత్వం చాటారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుపుతున్న యువ నేత లోకేష్ బాబుకు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు శివం ఫౌండేషన్ తరపున తెలిపారు.

## బొమ్మన బోయిన వెంగయ్యను ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో -చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని పామూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు డోలా శేషాద్రి క్యాంపు కార్యాలయం నందు గురువారం నూతనంగా డాక్టరేట్ అందుకొని, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చే ఘన సన్మానం పొందిన సి ఎస్ పురం టిడిపి మండల అధ్యక్షుడు బొమ్మన బోయిన వెంగయ్య ను ఎస్సీ సెల్ అధ్యక్షుడు డోలా శేషు, షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు డాక్టర్ వెంగయ్య కు శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డోలా శేషాద్రి, మాచర్ల రహిమాన్, ఆర్ఆర్ రఫీ, హాజీ గౌస్, గుత్తి మహేష్, పిడుగు శీను, అబ్బా రెడ్డి రాజా, మీనిగ శ్రీను, కృష్ణమోహన్, మాలకొండ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు - కేక్ కట్ చేసిన ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారి జన్మదిన సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ శ్రీ గూడూరి ఎరిక్షన్ బాబు గారి ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి నారా లోకేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకువచ్చి నాణ్యమైన విద్యను అందజేయడంతో పాటు, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న వ్యక్తి నారా లోకేష్ గారని కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు...

## మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు




దోర్నాల, మండల రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా,పెద్ద దోర్నాల మండల కేంద్రంలో తెదేపా యువ నాయకులు బట్టు రిత్విక్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు వారి భ్రమరాంబ డిగ్రీ కళాశాలల్లో ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని కేక్ కట్ చేశారు.....!స్థానిక



ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణి చేశారు. తదనంతరం అయిన ముక్కుల గ్రామం వద్ద ఎస్సీ పాలెం వద్ద సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ నందు బాలికలకు నోట్ బుక్స్, పెన్నులు, స్కూల్ పాడ్స్, పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బట్టు సుధాకర్ రెడ్డి, బట్టు విద్య సంస్థల చైర్మన్ బట్టు రమణ రెడ్డి, మరియు దోర్నాల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, దొడ్డ శేషాద్రి, వలి, సుబ్బారెడ్డి, మంజూర్, జనసేన పార్టీ అధ్యక్షులు కే మురళి, తదితరులు, అందరూ పాల్గొన్నారు..!!

## "కాశి నాయన అన్నపూర్ణేశ్వరి దేవి ఆశ్రమాన్ని సందర్శించిన జానపద కవి, కళాకారుడు గోరేటి వెంకన్న



పెద్ద దోర్నాల, జనవరి 23.(శుభోదయం న్యూస్) మండల రిపోర్టర్ ఆవులయ్య: ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం, వై. చెర్లోపల్లి. మోట్ల మల్లికార్జున పురము నందు కాశి నాయన, అన్నపూర్ణేశ్వరి దేవి ఆశ్రమాన్ని హైదరాబాద్ పట్టణమునకు చెందిన ప్రముఖ జానపద కవి, జానపద కళాకారుడు, గోరేటి. వెంకన్న గురువారము సందర్శించారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామిని, కాశి నాయనను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ జానపద కళాకారుడు, కవి గోరేటి. వెంకన్న మాట్లాడుతూ కాశి నాయన అన్నపూర్ణేశ్వరి దేవి ఆశ్రమాన్ని ఇంకా అభివృద్ధి చేయుటకు, ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ ఆశ్రమానికి నా వంతు సహాయ సహకారాలు%ఎ% అందిస్తానని అన్నారు. శ్రీశైలం వెళ్లే భక్తులకు, పాదాచార్యులకు, ప్రయాణికు లందరూ ఈ కాశి నాయన ఆశ్రమం లో నిత్య అన్నదాన కార్యక్రమం జరుగుతున్నది. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. కాశి నాయన అన్నపూర్ణేశ్వరి దేవి ఆశ్రమము అందరికీ అందుబాటులో ఉన్నది. కావున ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని. ఆశ్రమాన్ని గొప్పగా అభివృద్ధి చెందేందుకు నా వంతు సహ సహకారము అందిస్తాను అన్నారు. నా వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గంటవాని పల్లె గ్రామం సర్పంచ్ ఎక్కంటి. వెంకటేశ్వర్ రెడ్డి, దొండేటి. వెంకటేశ్వర్ రెడ్డి, దొండేటి. లింగారెడ్డి, బట్టు. శివారెడ్డి, బొట్టుకు.లక్ష్మయ్య, కాశి నాయన అన్నపూర్ణేశ్వరి దేవి ఆశ్రమం, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరాయకొండలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు సింగరాయకొండలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు అర్పించి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ వేడుకల్లో మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, మరియు అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వాక్ థాన్ కార్యక్రమం నిర్వహించిన రవాణా శాఖ అధికారి టి.వి.ఎన్. లక్ష్మీ



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):36వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివిఎన్ లక్ష్మీ గురువారం కందుకూరు పట్టణం లో వాక్ థాన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ పాల్గొని పచ్చజెండా ఊపి వాక్ దాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సబ్ కలెక్టర్ ఆఫీస్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ గవర్నమెంట్ హాస్పిటల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఎన్టీఆర్ సర్కిల్ నందు విద్యార్థిని విద్యార్దులు మానవహారంగా ఏర్పడి జాతీయ రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్బంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రతా



నియమాలు నిబంధనలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ పాటించి ప్రమాదాలు అరికట్టాలని కందుకూరు ప్రజలకు తెలిపారు.ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తద్వారా అందరికీ అవగాహన కల్పించాలని 18 సంవత్సరములు వయసు నిండి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉన్నవారు మాత్రమే వాహనములు నడపాలని ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని అలాగే కారు నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని అవగాహన కల్పించారు. అనంతరం ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టివిఎన్ నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలను పాటించాలని ప్రమాదరహిత సమాజాన్ని నిర్మించాలని ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా వ్యవహరించి ఎవరూ కూడా ప్రమాదాల బారిన పడకూడదని సూచించారు అదేవిధంగా ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఎం వి యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులను కూడా బాధ్యులుగా వ్యవహరిస్తూ వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మోటార్ వాహనముల తనిఖీ అధికారి సిహెచ్ రాంబాబు కావలి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.లక్ష్మీబాయి,రవాణా శాఖ సిబ్బంది మరియు వివేక డిగ్రీ కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మానసిక దివ్యాంగుల పిల్లలకు పలకలు బలపాలు పంపిణీ



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్నవారిని ఆదుకుందాం అంటూ నిరంతరం పేదవారి అవసరాలు తీర్చే దిశగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు (8341221414) వారి ఆధ్వర్యంలో ఈరోజు గొల్ల రవికుమార్ (ధర్మవరం),బొమ్మిశెట్టి శ్రీనివాసులు ( శ్రీ శ్రీనివాస మెడికల్ జనరల్ స్టోర్స్ ) గార్ల సహకారంతో కందుకూరు పట్టణం కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలోని పిల్లలకు పలకలు బలపాలు, అల్పాహారం పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవా హృదయ డాక్టర్ రవ్వా శ్రీనివాసులు (ఎల్ ఐ సి ఏజెంట్)గారు మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు, పలకలు అవసరమని తెలిసి మా గ్రూపులో పెట్టగానే వెంటనే స్పందించిన దాతలిద్దరికి దన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు,సుబ్బారెడ్డి,శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ రవ్వా అరుణ గార్లు పాల్గొన్నారు.

# టంగుటూరు గ్రంధాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అధికారి!



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- స్థానిక గ్రంథాలయాన్ని ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి కాసు ఆదిలక్ష్మి గురువారం అకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ క్రమంలో భాగంగా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..టంగుటూరు మండలంలోని అన్ని పంచాయతీల్లో గ్రంథాలయాలకు కట్టవలసిన సెస్సును కట్టించే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ నిర్వహకులు గుమ్మడి వర్ధన్ రాజు ఆమెతోపాటు ఉన్నారు.

# బి ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల వారి 11వ వార్షిక క్రీడా వేడుకల్లో ఎమ్మెల్యే ఇంటూరి




కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్ నందు బిఆర్ ఆక్స్ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ స్పోర్ట్స్ క్యాంపస్ నందు గురువారం జరిగిన 11 వ వార్షికోత్సవ క్రీడా వేడుకలు ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి



నాగేశ్వరరావు హాజరై కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పిల్లలకు చదువుతో పాటు మానసిక ఉల్లాసం, క్రీడలు ఎంతో ముఖ్యమని జిల్లా స్థాయిలో ఉన్నత విద్యాసంస్థల్లో ఒకటైన బి ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థలు మరింత ఎదగాలని.పేద,మధ్యతరగతి విద్యార్థులకి ఉన్నత విద్యను అందించాలని యాజమాన్య సిబ్బంది ని అభినందించి



ఆకాంక్షించారు.విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ.మేము విద్యాసంస్థలను పెట్టింది ఆశ కోసం కాదని ఓ ఆశయం కోసమని, విద్యార్థుల కు మంచి విద్య ను అందించడం తో పాటూ మానసిక ఉల్లాసం పెంపొందించడానికి కృషి చేస్తామన్నారు.అనంతరం ఎన్సిసి విద్యార్థులు చేసిన డ్రిల్ వీక్షకులను అలరించింది.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు,కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కర రావు,బి.నరేంద్ర బాబు,పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్,తదితర ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఇంటూరికి అరుదైన త్రెడ్డింగ్ ఆర్ట్ చిత్రపటం బహుకరణ



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):వలేటివారిపాలెం మండలం చెర్లోపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు బూసి రంగయ్య కుమారులు హరి ప్రసాద్, హరి కుమార్ లు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పై వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఇంటూరి నాగేశ్వరరావు త్రెడ్డింగ్ ఆర్ట్ ప్రతిమను ప్రత్యేకమైన కళాకారుచే తయారు చేయించారు. విజయనగరం కు చెందిన త్రెడ్డింగ్ ఆర్టిస్ట్ కిషోర్ 485 శీలలు, 6 కిలోమీటర్ల దారం, 4500 లైన్ లతో అల్లిక చేసి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చిత్రాన్ని రూపొందించారు. ఈ య్నెక్క చిత్రపటాన్ని గురువారం నారా లోకేష్ పుట్టిన రోజు కార్యక్రమం సందర్భంగా టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కు బహుకరించారు. కార్యక్రమానికి వచ్చిన పలువురిని ఎమ్మెల్యే త్రెడ్డింగ్ ఆర్ట్ చిత్రపటం విశేషంగా ఆకట్టుకుంది. అత్యంత ప్రత్యేకమైన ఈ త్రెడ్డింగ్ చిత్ర కళ అధిక శ్రమ, సమయం పడుతుందని కొందరు కళాభిమానులు వారి అభిప్రాయం వ్యక్త పరిచారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పై వీరాభిమానంతో ప్రత్యేకంగా ఈ చిత్రాన్ని చేపించిన బూసి రంగయ్య కుమారులను ఎమ్మెల్యే మనస్ఫూర్తిగా అభినందించారు. నిత్యం తనపై ఎనలేని అభిమానాన్ని చూపుతున్న చెర్లోపాలెం బూసి బ్రదర్స్ తోపాటు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు కృతజ్ఞతలు చెప్పారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు, బూసి రంగయ్య, మద్దులూరి గోవింద్, మద్దులూరి గోపి, దామవరపు సుబ్బారావు, కొండయ్య, రంగయ్య, మద్దులూరి నాగరాజు, నాగేశ్వరరావు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు : మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మాత్యులు నారా లోకేష్ బాబుకు కందుకూరు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ లోకేష్ బాబు రాజకీయంగా పరిణితి చెందాడని, రాబోవు రోజులలో తెలుగుదేశం పార్టీకి మంచి నాయకత్వం కలిగిన నాయకుడు దొరికాడని మంత్రిగా తానేదో నిరూపించుకున్నాడని లోకేష్ పై ప్రశంసల వర్షం కురిపించారు. రాష్ట్రానికి కావలసిన పరిశ్రమలను తీసుకురావడంలో సక్సెస్ అయ్యాడని తద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపటంలో లోకేష్ బాబు ముందు వరుసలో ఉన్నారని అభినందించారు.

# మందకృష్ణకు మద్దతునిద్దాం - వర్గీకరణ సాధిద్దాం : బీసీ నేత దరువు అంజన్న



శంకర్ పల్లి, (శుభోదయం న్యూస్): ఆది జాంబవంతుని వారసులు ఈ దేశ మూలవాసులైన మాదిగలు వెనుకబడ్డ మాట వాస్తవమని బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న అన్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో అంజన్న మాట్లాడుతూ....మాదిగ,మాదిగ ఉప కులాల బతుకుల్లో వెలుగులు నింపాలన్న ఆశయంతో 1994 లో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మొదలైన దండోరా ఉద్యమం నేటికీ 30 సంవత్సరాలు పూర్తి కావస్తున్నదని, ఇప్పటివరకు వేసిన అన్ని కమిషన్లు ఎస్సీ ఎ బి సి డి వర్గీకరణ జరగవలసిందే అని చెప్పినప్పటికీ, సుప్రీంకోర్టు సైతం ఆగస్టు ఒకటో తారీఖున ఎస్సీ వర్గీకరణ జరగవలసిందని చెప్పినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ఇప్పటికీ అమలు చేయాలేదని అందుకే ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల మహాప్రదర్శనకు బీసీలుగా తరలిరావాలని దరువు అంజన్న పిలుపునిచ్చారు. ఉద్యమకారులు, కవి మోహన్ బైరాగి మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ప్రజాస్వామికమైన డిమాండ్ అని దానిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహా ప్రదర్శనకు ఎస్టీ, బీసీలు, ఓసీలు సైతం మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, శంకర్ పల్లి మండలం అధ్యక్షులు బండ్లగూడ శ్రీనివాస్, లక్ష్మణ్, సంజీవ్, రామ్ చందర్, మారయ్య మాదిగ, ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు.

# సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగుట్టుకున్న మొబైల్ ఫోన్ ను అందజేసిన ఎస్ఐ సుధాకర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ): లింగంపేట మండలం అయ్యపల్లి తాండాకు చెందిన మునావత్ రమేష్ తండ్రి అమ్రు తన మొబైల్ ఫోన్ పోయిందని లింగంపేట పీస్ లో ఫిర్యాదు ఇవ్వగా. గురువారం సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ట్రేస్ చేసి బాదితునికి అతని మొబైల్ అప్పగించనైనదని లింగంపేట ఎస్ ఐ సుధాకర్ తెలియజేసారు.

# ఎమ్మెల్యే మదన్ నేతృత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న వెల్లుట్ల సంతోష్ కుమార్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా పాలనలో భాగంగా ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామంలో ప్రజా పాలన సభ కార్యక్రమంలో పాల్గొన్న వెల్లుట్ల సంతోష్ కుమార్.ఈ సందర్భంగా వెల్లుట్ల సంతోష్ కుమార్ తన స్వగ్రామం అయిన వెల్లుట్ల గ్రామస్తులతో మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డ్స్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, మొదలైన పథకాలు పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అందేలా



చూస్తామన్నారు.అలాగే గురువారం ఏదైనా అనివార్య కారణాలవల్ల ఈ గ్రామ సభలో హాజరుకాని లబ్ధిదారుల అధైర్య పడొద్దు, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి పాలనలో ఏ నిరుపేద కుటుంబానికి అన్యాయం జరగదని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని, వెల్లుట్ల సంతోష్ కుమార్ తన స్వగ్రామం అయినా వెల్లుట్ల గ్రామస్తులతో అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వెల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ): సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో నేతాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ యువజన సంఘ సభ్యులు మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. యువత మహనీయుల అడుగుజాడలల్లో నడవాలని వారు పేర్కొన్నారు. యువతకు స్ఫూర్తి నేతాజీ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పరాక్రమ్ దివస్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం




బీర్కూర్, మండలం రిపోర్టర్- పవన్ కుమార్ (శుభోదయం న్యూస్) : బీర్కూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల విద్యాలయంలో నెహ్రూ యువ కేంద్రం మరియు సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పరాక్రమ్ దివాస్ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. నేతాజీ జయంతి సందర్భంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సేవా సంఘం ఫ్రెండ్స్ యూత్ ఉపాధ్యక్షుడు సునీల్ రాథోడ్ మాట్లాడుతూ భారతీయుల సైన్యం ఆజాద్ హిందూ ఫౌజ్-ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించి, శిక్షణ ఇచ్చి, "జై హింద్" అనే ఉత్తేజపూరితమైన నినాదాన్ని, మొట్టమొదటి స్వాతంత్ర్య భారత ప్రభుత్వాన్ని అండమాన్ లో ఏర్పాటుచేసిన ఘనత నేతాజీది.స్వాతంత్ర్యం ఒకరు ఇచ్చే బిక్ష కాదు, యుద్ధం చేసి సాధించుకోవాల్సిన హక్కు"అని ఎలుగెత్తి చాటిన నాయకుడు నేతాజీ అన్నారు.ఈ కార్యక్రమంలో గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ శివకుమార్ ,వైస్ ప్రిన్సిపాల్ సరిత తదితరులు పాల్గొన్నారు...

## సబ్ కలెక్టర్ కి వినతీ పత్రం




బీర్కూర్, మండలం రిపోర్టర్ – పవన్ కుమార్ (శుభోదయం న్యూస్) : బీర్కూర్ మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులలో భాగంగా గత సంవత్సరం నుండి రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణం సముదాయంలో ఉన్న వారు గ్రామపంచాయతీకి ఇచ్చిన 43 ఫీట్లు తీర్మానానికి కట్టుబడి ఉన్నాము కానీ మండల కేంద్రం అభివృద్ధికై ఇష్టప్రకారం దుకాణ సముదాయాలు కూల్చుము కానీ కొన్ని దుకాణ సముదాయాలు కూల్చకుండా ఉన్నారు.కావున అందరికీ మీరు సమన్యాయం జరిగేలా బీర్కూర్ మండలంలోని కోదండ రామాలయం వద్ద ఇరువైపులా డ్రైనేజీ పనులు ఇంకా పూర్తి కాలేదు దీనిపైన మేము 6 నెలల నుండి కి గ్రామపంచాయతీకి పలుమార్లు వినతి పత్రం ఇచ్చినాము కానీ వారి నుండి ఎటువంటి స్పందన లేదు. సంబంధిత కాంట్రాక్టు గారి కి విన్నవించిన పట్టించుకోవడం లేదు వారు కూడా పట్టించుకోవడం లేదు. రాముని గుడి వద్ద రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ పనులు ఆపినారు కావున దయచేసి బీర్కూరు మండల కేంద్రంలో అందరికీ సమన్యాయం జరిగేలా చూడాలని బీర్కూర్ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు : సిపిఐ పట్టణ కమిటీ



వలిగొండ, మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఇంద్రమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో పూర్తిగా అక్రమాలు అవకతవకలు జరిగాయని సిపిఐ వలిగొండ పట్టణ కార్యదర్శి సుద్దాల సాయికుమార్ ఆరోపించారు, వలిగొండలో ఇండ్ల కోసం సర్వే చేసిన అధికారులు పూర్తిగా అర్హులని కాకుండా వారికి ఇష్టం వచ్చిన వారిని ఎంపిక చేయడం ఏమిటని, బహులాంతస్తులు ఉన్న వారిని ఈ లబ్ధిదారుల లిస్టులో పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు, తూతూ మంత్రంగానే సర్వే చేశామంటే చేశాము అనే విధంగా అధికారులు వ్యవహరించారని , ఇందులో అర్హులైన పేదలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు, అర్హుల లిస్టు చూస్తే అధికారుల పనితనం మనకు కనబడుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తిగా అసంబద్ధంగా ఉందని సరైన జవాబుదారీతనం అధికారుల వద్ద లేదని వెంటనే అర్హులైన వారి జాబితా ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మచ్చ లక్ష్మీనారాయణ బొడిగే సుదర్శన్ సలిబద్రి రవీందర్ పారుపల్లి నరసింహా సోప్పరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు కేటాయించడం జరుగుతుంది రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి(శుభోదయం న్యూస్) ప్రాధాన్యతా ప్రకారం అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్



అన్నారు. గురువారం 30 వ డివిజన్ సీతా నగర్ లో నిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ది పొందుతారని



అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కొత్త ఆహార భద్రతా కార్డులు ఈ నెల 26 నుండి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ వార్డు సభలో రామగుండం మండల తహశీల్దార్ కుమార స్వామి , నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రాయలి%శీ%గు , ఎ ఇ . మీర్ , సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా గురువారం 5, 10, 15, 20, 25, 29, 30 35, 40, 45, 50 డివిజన్ లలో వార్డు సభలు జరిగాయి.

## బిఆర్ఎస్ పార్టీకి సీనియర్ నాయకులు ఈదునూరి నర్సింగ్ రాజీనామా



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా 2001 సంవత్సరం నుండి, ఇప్పటివరకు బిఆర్ఎస్ పార్టీ లో గత 24 సంవత్సరాలుగా. తెలంగాణ ఉద్యమం మరియు పార్టీ కోసం నాయొక్క అమూల్య మైన కెరియర్ ను సైతం వదులు కొని, క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తున్నాను. నాటి తెలంగాణ ఉద్యమంలో నేను అనేక ఉద్యమ పోరాటాలు, ఆందోళనలు, నిర్వహించి, అక్రమ అరెస్టులు, పోలీసుల నిర్బంధాలను ఎదుర్కొని ప్రజా సమస్యల పట్ల, నిరంతరం ఎప్పటికప్పుడు పోరాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం, ఎన్నికలలో పార్టీ పార్లమెంటు, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం నా వంతుగా అహర్నిశలు కష్టపడుతూ.. పార్టీలో కార్య కర్తగా కొనసాగుతున్నాను. కానీ రాష్ట్ర పార్టీ, జిల్లా అది నాయకత్వం పార్టీ కోసం కష్ట పడే, సీనియర్ నాయకులను కార్యకర్తలకు, సముచిత స్థానం కల్పించకుండా మరియు జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీలో రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించే నాయకులు లేక పోవడం బాధాకరం అని తెలియ జేస్తూ రామగుండం నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీకి మరియు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాట్లుగా తెలుపుతూ ఈ రాజీనామా లేఖను గౌరవ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ గారికి అందజేయనున్నట్లు ఈదునూరి తెలియజేశారు.

## చంద్రగిరి శ్రీనాథ్ జన్మదినం సందర్బంగా వారి జ్ఞాపకార్థం కొరకు తబితా ఆశ్రమంలో పిల్లలకు రగ్గులు, అన్నదానం చేసిన మద్దెల దినేష్ సౌజన్య




రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) గోదావరిఖని ప్రాంతంలోని విఠల్ నగర్ నివాసి అయిన యువకుడు చంద్రగిరి శ్రీనాథ్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందడం జరిగిందని, నేడు శ్రీనాథ్ జన్మదినం సందర్భంగా వారి జ్ఞాపకార్థం కొరకు రామగుండం తబితా ఆశ్రమంలోని పిల్లలందరికి కుటుంబ సభ్యులు మద్దెల దినేష్ సౌజన్య రగ్గులు అందజేసి అనంతరం భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం మద్దెల దినేష్ సౌజన్య మాట్లాడుతూచంద్రగిరి శ్రీనాథ్ కల్మషం లేని వ్యక్తి అని అందరితో మంచిగా ఉండే వాడని, సమాజాన్ని ప్రేమించేవాడని, ముఖ్యంగా నిరాశ్రాయులకు, నిరుపేదలకు, అన్నర్థులకు నిరంతరం తన వంతు సహాయ సహకారాలు అందించేవారని, తబితా ఆశ్రమంతో వీడదియని అనుబంధం అని అలాంటి వ్యక్తి ఆయన శ్రీనాథ్ మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు.ప్రతి ఏటా తన జన్మదినాన్నిపురస్కరించుకొని సేవ కార్యక్రమాల చేసుకునే వాడని ఈసారి జన్మదినం రోజున మన మధ్య లేకపోవడంతో కుటుంబ సభ్యులంతా దుఃఖసాగరంలో మునుగిపోయారన్నారు.పిల్లలందరికీ రగ్గులు పంపిణీ చేసి అనంతరం భోజనాలువడ్డించడం జరిగిందన్నారు.




## గోదావరిఖనిలో "సంక్రాంతికి వస్తున్నాము" సినిమా సంచలన విజయం సాధించినందుకు కేక్ కట్ చేసి అభిమానుల సంబరాలు




గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) విక్టరి వెంకటేష్ "సంక్రాంతికి వస్తున్నాం" సినిమా సంచలన విజయం సాధించడమే కాకుండా, కేవలం 7 రోజుల్లో 203 కోట్లుం గ్రాస్, కేవలం 6 రోజుల్లో 100 కోట్ల షేర్ సాధించి అన్ని రికార్డులు బద్దలు కొట్టి సంక్రాంతి విన్నర్ గా నిలిచి, ఆల్ టైమ్




ఇండస్ట్రీ హిట్ గా నిలిచిన సందర్భంగా గోదావరిఖని ఊర్వశి థియేటర్ నందు విక్టరి వెంకటేష్ అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో విక్టరి వెంకటేష్ అభిమానులు మహమ్మద్ రఫీ,ఆలకుంట రాజేందర్, సిద్దు, తల్వార్, చిప్పకుర్తి రాజు, పారుపల్లి వెంకటేష్, జడల రవి, పందిళ్ళ జూపాక శ్రీకర్ సంతోష్ తండే సంజయ్ లకు శ్రావణ్ విశాల్ ఇంకా థియేటర్ స్టాప్ పాల్గొనడం జరిగింది.

## గ్రామ సభల్లో పోచారం




బీర్కూర్, మండల రిపోర్టర్ – పవన్ కుమార్ (శుభోదయం న్యూస్): బాన్సువాడ నియోజకవర్గం పరిధిలో బాన్సువాడ పట్టణంలో 13వ, 15వ వార్డులలో వార్డుసభ మరియు పోతంగల్ మండల పరిధిలో



హెగ్డోల్లి,కోటగిరి మండల పరిధిలో అడ్కాస్ పల్లి,బస్వాపూర్ గ్రామాల్లో గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు ఈ సందర్భంగా పోచారం మాట్లాడుతూ...అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే గ్రామ సభలు..తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,రేషన్ కార్డుల పంపిణీ తదితర కార్యక్రమాలను ఈనెల 26వ తేదీ నుంచి అందించడానికే ఈ గ్రామసభలు నిర్వహించుకున్నాం...అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం.. వాటిలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రజాపాలన గ్రామసభ నిర్వహించడం జరుగుతుంది.గ్రామ సభ ద్వారా గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుంది.ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారుల జాబితాలో పేరు లేకపోయిన నిరాశ పడవద్దని ఇది నిరంతర ప్రక్రియ దరఖాస్తు పెట్టుకుంటే సంబంధిత అధికారులు పరిశీలించి లబ్ధిదారులకు లబ్ది జరిగేలా చర్యలు చేపడతారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి , బాన్సువాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ శ్రీ జంగం గంగాధర్ ,కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు మరియు బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు,అధికారులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు..

## సందడిగా ప్రజాపాలన గ్రామసభలు





పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్):ఎల్లాపూర్ గ్రామసభలో బుధవారం మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజల కోసమే ప్రజాపాలన అని పేర్కొన్నారు.అర్హుల జాబితాను ప్రకటించి,నూతన దరఖాస్తులను తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.కాగా నార్సింగి,బాచారం,మిన్ పూర్,లక్ష్మి నగర్,ఎన్కేపల్లి, పలు గ్రామాలలో ఈకార్యక్రమం జరిగింది.రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా గురించి ప్రజలు అధికారులకు దరఖాస్తులు అందజేశారు.ఈసందర్భంగా స్థానిక తహసీల్దార్ సతీష్ కుమార్,డిప్యూటీ తహసీల్దార్ విజయ లక్ష్మి,ఎంపీడీఓ విష్ణు వర్ధన్,వ్యవసాయ శాఖ అధికారి నాగమాధురి,విస్తరణ అధికారులు ఆసిఫ్,ఇంచార్జ్ ఎంపీవో పరమేశ్వర్ పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్,ఇసాక్,తుకారాం,నవీన్,అధికారులు ఇరిగేషన్ ఏఈ విజయ్ కుమార్,ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ సురేష్,కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,ఆయా గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదినారాయణ స్వామి వార్షికోత్సవ (జాతర) గోడపత్రిక ఆవిష్కరణ

..ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ రామోజీరావు..”



జిన్నారం (శుభోదయం న్యూస్ ):సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం కొడకంచి గ్రామంలో తెలంగాణ కంచి కొడకంచిగా పేరుగాంచిన బంగారు బల్లి వెండి బల్లి కలిగిన క్షేత్రంగా శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆదినారాయణ స్వామి వారి దివ్య వార్షికోత్సవము (జాతర) యొక్క గోడపత్రిక ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఫిబ్రవరి 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు ఉంటాయని ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ రామోజీరావు తెలిపారు. ముఖ్యంగా 8వ తేదీ నాడు స్వామివారి దివ్య రథోత్సవము (రథయాత్ర) ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నారాయణ చారి ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ అల్లాణి రామోజీరావు, అల్లాణి సంతోష్ రావు, అల్లాణి వెంకట మల్లికార్జున్, తాజా మాజీ సర్పంచ్ శెట్టి శివరాజ్, మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ నాయకులు పాతూరి భాస్కర్ యువ నాయకులు, సాయి కుమార్ గౌడ్, కృష్ణ గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని అశోక్ నగర్ లోని ఉర్దూ మీడియం విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ చేసిన ఎంఐఎం పార్టీ హైదరాబాద్ ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్ ఖాద్రి



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) గోదావరిఖని అశోక్ నగర్ లోని ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సాలారే మిల్లత్ ఆల్ ఇన్ వన్ 2025 గైడ్స్ ను గోదావరిఖని ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్ ఖాద్రి మాట్లాడుతూ., ముస్లింల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేతఅందుకు ఎంఐఎం కృషి. అని అన్నారుబారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ కృషితోనే మైనార్టీ గురుకులాల అంకురార్పణ. ఎంఐఎం పార్టీ కృషితో తెలంగాణ రాష్ట్రంలో రెండవ అధికార భాషగా గుర్తించేందుకు ఎంఐఎం పార్టీ విశేషంగా కృషి చేసిందని, ఎమ్మెల్సీ మిర్జా రహ్మత్ బేక్ ఖాద్రి అన్నారు. విద్యార్థులందరూ ముఖ్యంగా బాల బాలికలు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జీవితంలో 10వ తరగతి వార్షిక పరీక్ష కీలకమని ఈ పరీక్షల్లో ఉత్తీర్ణం అవ్వడానికి సాలారే మిల్లత్ గైడ్స్ దోహదపడుతుందని అన్నారు. మాజీ ఎంపీ దిగువంత సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ భవిష్యత్తు తరాలకు ఉన్నత విద్యను అందించాలనే సంకల్పంతో గత 20 సంవత్సరాల క్రితం ఆల్ ఇన్ వన్ గైడ్స్ ను ఎంఐఎం పార్టీ తరపున ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అందజేస్తున్నట్లు, సాలారే మిల్లత్ తర్వాత తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీలు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఉర్దూను బ్రతికించడం కోసం ఉర్దూ మీడియం పాఠశాల విద్యా ప్రమాణాలు పెంచడం కోసం ముస్లింల విద్యాభివృద్ధి కోసం ఆగమైనటువంటి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రామగుండం నియోజకవర్గ ఎంఐఎం పార్టీ నగర నాయకుడు మీర్ జాకీర్ అలీ మాట్లాడుతూ.. తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ శాసనసభ పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీల సారథ్యంలో హైదరాబాద్ నగర వ్యాప్తంగా పేద ముస్లింల పిల్లలకు బాసటగా నిలవాలని సంకల్పంతో కార్పొరేట్ స్థాయిలో 30 పాఠశాలలను స్థాపించి 30 వేల మంది విద్యార్థులకు ఏటా విద్యను ఉచితంగా అందిస్తున్నటువంటి ఘనత వీరికే దక్కుతుందని అన్నారు. ముస్లిం యువత చెడు వ్యసనాలను మాని ఉన్నతమైనటువంటి చదువులు చదివి ఉన్నత శిఖరాలను అతిరోహించి రాజకీయాల్లో రాణించాలని, తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. నేడు ముస్లింలు క్రీడల్లో, ఉన్నత విద్యలో, సివిల్స్ ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, గ్రూప్1 వంటి ఉద్యోగాల్లో, డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, ఇటు రాజకీయాల్లో రాణిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రటరీలు, షేక్ హుస్సేన్ బాజీ, సయ్యద్ ఖాదర్ అలీ, పార్టీ ఎగ్జిక్యూటివ్ సయ్యద్ మోయిన్, 8 ఇంక్లైన్ కాలనీ టౌన్ మహమ్మద్ హమీద్, జావీద్, రహీముద్దీన్, రమేష్. గోదావరిఖని టౌన్ షేక్ యాకుబ్, మహమ్మద్ హమీద్, నిజాం, తాజ్, నజీర్, రఫీక్, శంకర్. ఎన్ టి పి సి టౌన్ మహమ్మద్ రహీం, సంపత్, ఆఫీస్, జహంగీర్ మల్లేష్.క తదితరులు పాల్గొన్నారు.

## ముంబాజీపేట్తండాలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి శుభోదయం న్యూస్:- ముంబాజీపేట్ తండాలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానఉపాధ్యాయుడు దూప్ సింగ్ నాయక్ మాట్లాడుతూ నేతాజీ తన కలెక్టర్ ఉద్యోగాన్ని వదిలేసి దేశం కోసం ఆర్మీ సైన్యాన్ని ఏర్పాటు చేసి, దేశ స్వతంత్రం కోసం పోరాటం చేసి, బ్రిటిష్ వారిని ఎదిరించడం జరిగింది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేష్ నాయక్, సర్దార్ నాయక్, గణేష్, మహేష్, రాహుల్, వసంత్, సర్దార్, రాములు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన ఎస్ టి ఓ, ఆఫీస్ సబార్డినేట్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) రామగుండం పట్టణంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఆనందరావు నుండి 10 వేలు లంచం తీసుకుంటుండగా రామగుండం ఎస్ టి ఓ, ఆఫీస్ సబార్డినేట్ లను గురువారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు ఆనందరావు తన పెన్షన్ మంజూరు, ఏరియర్స్ ఇతరత్రా బెనిఫిట్స్ సంబంధించిన బిల్లులను మంజూరు చేయాలని పెద్దపల్లి జిల్లా రామగుండం సబ్ ట్రెజరీ ఆఫీసర్ ను కోరాడు. అయితే వారు డబ్బులు డిమాండ్ చేయడంతో కరీంనగర్ ఏసిబీ డిఎస్పి రమణ మూర్తిని కలిసి లంచం అడిగిన విషయాన్ని వెల్లడించారు. దీనితో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు గురువారం రిటైర్డ్ ఉపాధ్యాయుడు నుండి 10 వేలు లంచం తీసుకున్నట్లు ఎస్ టి ఓ మహేశ్వర్, ఆఫీస్ సబార్డినేట్ పవన్ లను పట్టుకున్నారు. అనంతరం కెమికల్ టెస్ట్ నిర్వహించి వాంగ్మూలాలను తీసుకొని నిందితులను కరీంనగర్ ఏసీబీ స్పెషల్ కోర్టులో హాజరుపరచరన్నారు.

## టేబుల్ టెన్నిస్ జిల్లా ఛాంపియన్షిప్ క్రీడా పోటీలు నిర్వహణ



ఖమ్మం, (శుభోదయం న్యూస్) జనవరి 23 :టేబుల్ టెన్నిస్ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో గల టేబుల్ టెన్నిస్ శిక్షణ కేంద్రం నందు టేబుల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు టేబుల్ టెన్నిస్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వి.ఎస్ .సాంబమూర్తి తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని టేబుల్ టెన్నిస్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు. ఈ టేబుల్ టెన్నిస్ ఆటల పోటీలు జనవరి 26 మధ్యాహ్నం రెండున్నర గంటల నుంచి ప్రారంబించబడి రాత్రి 8 గంటలకు ముగుస్తాయని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు (9848408335,9491820320) నెంబర్లను సంప్రదించి క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. వాల్ పోస్టర్ ఆవిష్కరణలో క్రీడాకారుల పేరెంట్స్ శృతి,కామేశ్వరి, పౌజ్యా, రాజేష్ ,పవన్,చలపతిరావు, మజహర్,రామారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు కొండా సురేఖకు ఆహ్వానం..!



వరంగల్, అల్లెపు శ్యామ్ (శుభోదయం న్యూస్): వరంగల్ జిల్లా బట్టల బజార్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ అటవీ, పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయా శాఖా మంత్రివర్యులు కొండా సురేఖని దేవాదాయ శాఖ ఆహ్వానించింది.ఈ మేరకు ఆలయ ఈవో రత్నాకర్ రెడ్డి,అర్చకులు మంత్రి సురేఖని హన్మకొండ రాంనగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించారు.మంత్రికి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలను అందించి, శాలువాతో సన్మానించి,వేదాశీర్వచనం చేశారు.ఫిబ్రవరి 1 నుంచి 6 వరకు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో మంత్రి సురేఖకి



తెలిపారు.ఫిబ్రవరి 4 న కల్యాణోత్సవం,ఫిబ్రవరి 5 న రథోత్సవాలను నిర్వహించనున్నట్లు వివరించారు.దాతల సహకారంతో దేవాలయానికి సమకూరిన నూతన రథాలను బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రారంభించాలని వారు మంత్రిని కోరారు.భక్తుల సౌకర్యార్థం చేస్తున్న ఏర్పాట్లను మంత్రి సురేఖ ఆరా తీశారు.బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే పరిస్థితుల నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ సిబ్బందికి మంత్రి సురేఖ సూచించారు.

## ప్రజల నుండి వినతులను స్వీకరించిన మంత్రి కొండా సురేఖ...!



వరంగల్, అల్లెపు శ్యామ్,(శుభోదయం న్యూస్): హన్మకొండ రాంనగర్ లోని తన నివాసంలో అటవీ,పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు.ఒక్కొక్కరిగా ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి ఆయా శాఖలు అధికారులను ఫోన్లలో సంప్రదించి,సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.సులువుగా పరిష్కరించాల్సిన సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను మంత్రి సురేఖ మందలించారు.మరోసారి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనుకాడనని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేస్తున్న నూతన పథకాలు అర్హులకు అందేలా ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నందున ఈ విషయంలో ఆందోళన చెందవద్దని మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల విషయంలో లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని మంత్రి తేల్చి చెప్పారు.అర్హులైన ప్రతి



ఒక్కరికి న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## గ్రామసభకు దరఖాస్తుల వెల్లువ




పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్ ):పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం ప్రజాపాలన గ్రామసభ ప్రత్యేక అధికారి డి.ఎల్.పి.వో సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు.సంబంధిత అర్హుల జాబితాను పంచాయతీ కార్యదర్శి నాయిమ్ చదివి గ్రామ ప్రజలకు వినిపించారు.ప్రభుత్వం చేపట్టే నాలుగు సంక్షేమ పథకాల గురించి గ్రామ ప్రజలు



భారీగా దరఖాస్తులు చేశారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రజిత,డిసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప,మాజీ సర్పంచ్ గురుమూర్తిగౌడ్,మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ గౌస్,కాంగ్రెస్ కిసాన్ సెల్ నాయకులు నిటలక్షాప్ప,నాయకులు నరేందర్ గౌడ్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రెడీమిక్స్ లారీ డ్రైవర్ లకి రావలసిన వేతనం ఇప్పించిన -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్



పటాన్చెరు (శుభోదయం న్యూస్ ):పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇండస్ట్రీ ఏరియా “ధనలక్ష్మి ట్రాన్స్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ రెడీమిక్స్ కంపెనీ” డ్రైవర్ లుగ మొత్తం 21 మంది డ్రైవర్ లు గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది. ఏమి కారణం ఏమి లేకున్నా కానీ వేతనం ఇవ్వకుండా, డ్రైవర్ లనీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది. రెడీమిక్స్ డ్రైవర్ లకి గత సంవత్సరం జులై, ఆగస్టు, సెప్టెంబర్, మొత్తం మూడు నెలల, వేత్తనం 21మంది డ్రైవర్ కార్మికులకు మొత్తం 19,0000 లక్షల రూపాయలు రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ లని అందర్ నీ ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, రెడీమిక్స్ డ్రైవర్ లకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ లకి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, “ధనలక్ష్మి ట్రాన్స్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్”, రెడీమిక్స్ కంపెనీ వద్దకు వెళ్లి 21 మంది కార్మిక డ్రైవర్ లకు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, డ్రైవర్ లకి మొత్తం, మూడు నెలలు వేతనం 1900000/- లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది. డ్రైవర్ లు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## గోలివాడ ప్రదీప్ కుమార్ కు విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు ఆకట్టుకున్న వాటర్ సైకిల్ ఆవిష్కరణ అవార్డుకు ఎంపిక చేసిన టీజీఐసీ సంస్థ






రామగుండం మండల రిపోర్టర్- తిరుపతి(శుభోదయం న్యూస్) పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్ర యువకుడు విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు -2025కు ఎంపికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఇన్నోవేషన్ సెల్(టీజీఐసి) ద్వారా ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రాంతాల నుండి వచ్చిన యువకులను ప్రోత్సహిస్తోంది. ప్రజలకు ఉపయోగపడే వస్తువులను కొత్తగా ఆవిష్కరణ చేసిన యువతకు ఈ ఏడాది విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు-2025లను ఇస్తోంది. ఈ అవార్డుకు రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి గ్రామానికి చెందిన గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్ర ఎన్నికయ్యాడు. వినూత్నంగా ఆకట్టుకునే వాటర్ సైకిల్ ను తయారు చేశాడు. పర్యాటక రంగానికి, మత్స్యకారులకు, ప్రజల ఆరోగ్యం కోసం ఈ ఆవిష్కరణ ఉపయోగపడుతుందని టీజీఐసి గుర్తించింది. వాటర్ సైకిల్ ఆవిష్కరణకు శ్రీకారం చుట్టిన గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్రను అభినందించిన టీజీఐసి, విలేజ్ ఇన్నోవేషన్ అవార్డు-2025కు ప్రదీప్ కుమార్ ను ఎంపిక చేసిందని ఎల్లంపల్లి గ్రామకార్యదర్శి సాగర్ తెలిపారు. జనవరి 26న అవార్డు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్ర ఈ అవార్డు గెలుచుకోవడం పై ఎల్లంపల్లి మాజీ సర్పంచ్ గుమ్ముల రవిందర్, గ్రామస్తులు ధర్మాజీ శ్రీనివాస్, ధర్మాజీ కుమార్, గుమ్ముల శ్రీకాంత్, గోలివాడ శేఖర్, కంది విజయ్ కుమార్, నున్న అజయ్ కుమార్, సంతోష్, కిషోర్, రాజు కుమార తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేసారు.

## సాదాసీదాగా గ్రామసభ




సంగెం, (శుభోదయం న్యూస్): మండలంలోని తీగరాజుపల్లి, ఎల్గూర్ రంగంపేట్, కుంటపల్లి గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు జరిగాయి. ఈ గ్రామ సభలలో అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలకు అప్లై చేసుకున్న లబ్ధిదారుల పేర్లు మాత్రమే చదివి వినిపించారు, అప్లై చేసుకోని వారు గ్రామసభ అనంతరం అప్లై చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. ఈ జాబితాలో పేర్లు లేనివారు అధికారులను మేము అర్హులం కాదా అని నిలదీయడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరూ మళ్లీ అప్లై చేసుకోవాలని అధికారులు చెప్పడంతో ఎన్నిసార్లు అప్లై చేసుకోవాలని మండిపడ్డారు. ఈ పథకానికి ఎంతమంది అర్హులుగా ఉన్నారు అని క్లారిటీ ఇవ్వాలని అధికారులను నిలదీసి గందరగోళం చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రాజ్ కుమార్, ఎస్సై నరేష్, పంచాయతీ కార్యదర్శి మమత, ఏ ఈ ఓ సరిత, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు,, మండల నాయకులు నరహరి, అంజన్ రావు, నాగరాజ్, గ్రామ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తమ ప్లాట్ పై దౌర్జన్యం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోండి బాధితులు శోభ, ధనుంజయ బాయ్ ల అవేధన



మేడిపల్లి, మండలం రిపోర్టర్ బైరెడ్డి సందీప్ రెడ్డి (శుభోదయం న్యూస్ ) జనవరి 23 : పైస పైస కూడబెట్టి పిల్లల భవిష్యత్ కోసం కొనుగోలు చేసిన ప్లాట్ (ఇంటి స్థలం) జోలికి వస్తే అంతుచూస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులు జోక్యం చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితులు శోభ, ధనుంజయ బాయ్ లు ఆవేదన వ్యక్తం చేశారు. వివారాల్లోకి వెళితే బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 76/6,76/7,76/8 లో 1978 లో భూ పట్టా దారులు లే అవుట్ చేశారు. అందులో నుండి దయానంద్ అనే వ్యక్తి జీపీఏ చేసుకుని ప్లాట్ నెంబరు 180 శోభకు,109 ధనుంజయ బాయ్ లకు విక్రయించడం జరిగింది. అయితే పిల్లలు చదువుల కోసం భవిష్యత్తులో వారి పెండ్లిల ఖర్చుల కోసం పెట్టుబడిగా కొనుగోలు చేసిన వీళ్ళు వారి పిల్లలు విదేశాలలో ఉంటుండంతో అక్కడే పిల్లలతో కలిసి ఉంటున్నారు. ఈ క్రమంలో స్వదేశానికి వచ్చిన సందర్భంలో తమ ఇంటి స్థలాలు ఏలా ఉన్నాయో చూసుకునేందుకు గాను అక్కడికి వెళ్ళి చూడగా తమకు చెందిన స్థలంలో తాత్కాలిక షెడ్ వేసి ఉండడం చూసి ఇరుగు,పొరుగు వారిని అడగ్గా కాలనీకి చెందిన స్థలమని ఇది స్థలం అని మీరు ఇక్కడ నుండి వెళ్ళి పోవాలని లేనిపక్షంలో మీ అంతు చూస్తామని కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు.దీంతో చేసేదేమీ లేక సదరు వృద్ధ మహిళలు భూమి పట్టదారుల వారసులైన కొత్త నవీన్ యాదవ్ ను ఆశ్రయించి అతనికే ఏజీపీఏ చేశారు. దాంతో అతను సదరు స్థలం వద్దకు వెళ్ళగా అతన్ని కూడా కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు భయభ్రాంతులకు గురి చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో చేసేదేమీ లేక జరిగిన విషయంపై మేడిపల్లి పోలీసులను ఆశ్రయించగా బెదిరింపులకు పాల్పడిన ఫిర్యాదు చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

## 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తాం

### మంత్రి నిమ్మల రామానాయుడు



2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తామని, నిర్వాసితులకు కూడా పూర్తి న్యాయం చేస్తామని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. నేడు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో జరుగుతున్న నూతన డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా పనులు జరుగుతున్న తీరును అధికారులు మంత్రికి వివరించారు. జగన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో విధ్వంసం జరిగిందని ఆయన ఆరోపించారు. సీఎం చంద్రబాబు షెడ్యూల్ ప్రకటించినట్లుగానే జనవరిలోనే డయా ఫ్రం వాల్ పనులు మొదలుపెట్టాం.. డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు సగం పూర్తవ్వగానే, ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులు కూడా మొదలుపెడతాం అని ఆయన అన్నారు. గతంలో 18 నెలలు కష్టపడి చంద్రబాబు డయా ఫ్రం వాల్ నిర్మిస్తే, జగన్ విధ్వంసం చేశాడు. జగన్ తుగ్లక్ పాలన ఫలితంగా పోలవరం ప్రాజెక్ట్ మరో 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళిపోయిందని ఆయన విమర్శించారు. పాత డయా ఫ్రంవాల్ బదులు కొత్త డయా ఫ్రం వాల్ నిర్మాణం వల్ల మరో వెయ్యి కోట్లు అదనపు భారం పడింది. ఏడేళ్ళ క్రితం పోలవరం నిర్వాసితులకు రూ. 800 కోట్లు పరిహారం అందించిన చంద్రబాబే మరలా ఇప్పుడు మరో రూ. 1000 కోట్లు పరిహారం అందించారని వెల్లడించారు. 2019 ఎన్నికల ముందు పోలవరం నిర్వాసితులకు అదనంగా రూ. 10 లక్షల రూపాయల పరిహారం అందిస్తానని చెప్పి%ా% గెలిచాక జగన్ నిర్వాసితులను మోసం చేశాడు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేంద్రాన్ని ఒప్పించి రూ. 12159 కోట్లు తీసుకొచ్చాం అని మంత్రి అన్నారు. నిర్వాసితులకు న్యాయం జరిగేలా, ప్రాజెక్టు నిర్మాణంతో పాటే, సమాంతరంగా పునరావాస కాలనీలు సైతం నిర్మిస్తాం. పోలవరం ప్రాజెక్టు పనులను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసి, గోదావరి జలాలను ఇటు ఉత్తరాంధ్ర, అంటు రాయలసీమకు తీసుకెళ్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేయడంతో పాటు నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తాం అని స్పష్టం చేశారు నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు.ఠ

## వైయస్సార్ సిపి ఐటి వింగ్ అధ్యక్షులుగా ఎం చంద్రశేఖర్ రెడ్డి



తుగ్గలి : పత్తికొండ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఐ టీ వింగ్ అధ్యక్షులుగా మండల కేంద్రమైన తుగ్గలి కి చెందిన ఎం. చంద్రశేఖర్ రెడ్డిని ఎంపిక చేస్తూ వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. వైఎస్ఆర్సిపి ఐటి వింగ్ అధ్యక్షులుగా ఎన్నికైన ఎం చంద్రశేఖర్ రెడ్డి మండల కేంద్రమైన తుగ్గలి కు చెందిన మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి (తుగ్గలి ప్రతాపరెడ్డి కుమారుడు) మనవుడు. ఈ సందర్భంగా ఎం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ సిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కు విధేయుడుగా ఉంటూ వైఎస్ఆర్సిపి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అలాగే తనకు పదవి రావడానికి సహకరించిన జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ,వైసిపి నాయకులు తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి, తుగ్గలి మోహన్ రెడ్డిలతోపాటు, మండల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.

## వంద కోట్ల ఓటర్లకు చేరువలో భారత్ : ఇసి




న్యూఢిల్లీ : దేశంలో ఓటర్ల సంఖ్య వంద కోట్లకు చేరువ కానుందని ఎన్నికల సంఘం (ఇసి) వెల్లడించింది. గతేడాది జరిగిన లోక్‌సభ ఎన్నికల కంటే ప్రస్తుతం ఓటర్ల సంఖ్య పెరిగిందని ఇసి వెల్లడించింది. లోక్‌సభ ఎన్నికల సమయంలో 96.88 కోట్ల ఓటర్లు వుండగా, ఆ సంఖ్య ఇప్పుడు 99.1 కోట్లకు పెరిగిందని ఇసి లెక్కలు వెల్లడిస్తున్నాయి. జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈ మేరకు ఎన్నికల సంఘం బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. 18- 29 సంవత్సరాల మధ్య వయసు గల ఓటర్లు 21.7 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని ఇసి ఈ ప్రకటనలో తెలిపింది. ఇటీవలి కాలంలో ఎన్నికల లింగ నిష్పత్తి కూడా పెరిగిందని ఇసి పేర్కొంది. 2024లో 948 పాయింట్లుగా ఉన్న లింగ నిష్పత్తి 2025కల్లా 954కి చేరింది. ఆరుశాతం మేర లింగనిష్పత్తి పెరిగిందని ఇసి తెలిపింది. కాగా, 1950 జనవరి 25న ఎన్నికల సంఘం ఏర్పాటైంది. ఇసి వ్యవస్థాయపక దినోత్సవం సందర్భంగా.. ప్రతి సంవత్సరం జనవరి 25న ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నాము. వచ్చే నెల ఫిబ్రవరి 5వ తేదీన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఎన్నికల షెడ్యూల్‌ని ప్రకటించే ఒకరోజు ముందు (జనవరి 6వ తేదీ) భారత్‌లో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, త్వరలోనే వంద కోట్ల ఓటర్లు కలిగిన దేశంగా భారత్ రికార్డు సృష్టిస్తుందని చీఫ్ ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు.

## సీఎం రేవంత్‌కు ఎమ్మెల్సీ కవిత లేఖ



తెలంగాణ భవన్ : స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపు ఇంకెంత కాలం? అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. ఆ లేఖలో 'మీ వైఖరితో బీసీలకు తీరని అన్యాయం జరుగుతోంది. రిజర్వేషన్ల పెంపును విస్మరిస్తే ఊరుకోబోం. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాల్సిందేనని' సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగంగా రాసిన లేఖలో పేర్కొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రధాన హామీ అయిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించడం. "కుల గణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోపే బీసీలకు రిజర్వేషన్ల పెంపు" అని కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో స్పష్టంగా పేర్కొని ఉంది. 6 నెలలు గడిచాయి ఏడాది గడిచింది.. అయినా కూడా రిజర్వేషన్ల పెంపునకు అతీగతీ లేదు. అశాస్త్రీయంగా బీసీ గణన నిర్వహించి, డెడికేటెడ్ కమిషన్ పేరిట కాలయాపన చేయడమే మీ ఆలోచనగా కనిపిస్తోంది' అని అన్నారు.

## వేతన జీవులను కనికరించేనా?

### బడ్జెట్‌లో ఆదాయపన్ను తగ్గింపుపై ఆశలు

### పరిశ్రమ వర్గాలు, నిపుణుల సానుకూల సూచనలు




న్యూఢిల్లీ: బడ్జెట్ 2025పై మధ్య తరగతి, వేతన వర్గాలు ఎన్నో ఆశలు పెట్టుకున్నాయి. ఆదాయపన్ను ఉపశమనం లభిస్తుందన్న అంచనాలతో ఉన్నాయి. పారిశ్రామిక, వాణిజ్య సంఘాలు, ఆర్థికవేత్తలు సైతం పన్ను తగ్గించడం ద్వారా ప్రజల చేతుల్లో ఆదాయం మిగిలించొచ్చని, ఇది మందగించిన వినియోగానికి ప్రేరణనిస్తుందని ఆర్థిక మంత్రికి సూచించడం గమనార్హం. దీంతో వ్యక్తిగత ఆదాయపన్ను పరంగా కొంత ఉపశమనం కల్పించొచ్చన్న అంచనాలు పెరిగాయి. ఇదే కనుక నిజమైతే అది వినియోగానికి ఊతమిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా బేసిక్ ఆదాయపన్ను మినహాయింపు పరిమితిని పెంచొచ్చని, పన్ను శ్లాబుల్లో సర్దుబాట్లు చేయొచ్చని, స్టాండర్డ్ డిడక్షన్‌ను పెంచొచ్చన్న అంచనాలు వినిపిస్తున్నాయి. వీటికితోడు పన్ను నిబంధనల్లో మార్పుల ద్వారా పన్ను చెల్లింపుదారులపై భారం తగ్గించొచ్చని భావిస్తున్నారు.

### అంచనాలు ఇలా..

నూతన పన్ను విధానంలో బేసిక్ పన్ను మినహాయింపు ఆదాయ పరిమితి రూ.3లక్షలు. రూ.3-7 లక్షల ఆదాయంపై 5 శాతం పన్ను అమల్లో ఉంది. రానున్న బడ్జెట్‌లో ఈ బేసిక్ మినహాయింపును రూ.5లక్షలకు పెంచొచ్చని తెలుస్తోంది. అప్పుడు రూ.3-7 లక్షల శ్లాబు కాస్తా రూ.5-7 లక్షలుగా మారుతుంది. దీంతో మొత్తం మీద రూ.10,000 మేర పన్ను ఆదా అవుతుంది. 7-10 లక్షల ఆదాయంపై 10% పన్ను ప్రస్తుతం అమల్లో ఉంది. అలాగే, రూ.10-12 లక్షల ఆదాయంపై 15 శాతం పన్ను అమలవుతోంది. వీటిల్లో ఎలాంటి మార్పులు చేయకపోవచ్చు. రూ.12-15 లక్షల ఆదాయంపై 20 శాతం పన్ను ప్రస్తుతం అమలవుతోంది. బడ్జెట్‌లో దీన్ని రూ.12-18 లక్షలకు సవరించొచ్చని భావిస్తున్నారు. 30 శాతం పన్నును రూ.18లక్షలకుపైన ఆదాయం ఉన్న వారికి వర్తింపచేసే అవకాశం ఉంది. ఇది ఆచరణలోకి వస్తే రూ. 18లక్షల వరకు ఆదాయం ఉన్న వారికి రూ.3లక్షల ఆదాయంపై 30 శాతం రూపంలో సుమారు రూ.90వేల వరకు ఆదా అవుతుంది. రూ.18 లక్షలకు పైన ఆదాయం కలిగిన వారికి ఎలాంటి ఊరట ఉండకపోవచ్చు. నూతన పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్ రూ.75,000గా ఉంది. దీన్ని రూ.1,00,000కు పెంచొచ్చని తెలుస్తోంది. నిజానికి రూ.50,000గా ఉన్న స్టాండర్డ్ డిడక్షన్‌ను గత బడ్జెట్‌లో రూ.75,000కు పెంచారు. మొత్తం ఆదాయంలో దీన్ని నేరుగా మినహాయించుకోవచ్చు. పాత విధానంలో ఇది కేవలం రూ.50,000గానే కొనసాగుతోంది. 72 శాతం మంది కొత్త విధానంలోనే పన్ను రిటర్నులు సమర్పించారు. పెద్దగా పన్ను మినహాయింపుల్లేని, సరళతర నూతన పన్ను విధానంలోకి క్రమేణా అందరినీ తీసుకురావడం కేంద్రం లక్ష్యంగా ఉన్నట్టు కనిపిస్తోంది. కనుక మరిన్ని పన్ను ప్రయోజనాలు కొత్త విధానంలో కల్పించడానికే ఆర్థిక మంత్రి పరిమితం కావచ్చు. రూ.2.5 లక్షలు మించిన పీఎఫ్ వడ్డీపై టీడీఎస్‌ను, ఉపసంహరణ వరకు వాయిదా వేసే అవకాశాలున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇ-సాప్‌లను విక్రయించినప్పుడే పన్ను చెల్లించేలా అనుమతించాలని, ఎన్ఆర్ఐల ఇల్లు విక్రయంపై టీడీఎస్ నుంచి మినహాయింపులు కల్పించాలన్న డిమాండ్లు సైతం ఉన్నాయి.

### ఆకర్షణీయంగా కొత్త పన్ను విధానం!

మరింత మందిని ఇందులోకి తీసుకురావడంపై దృష్టి 5 % పన్ను శ్లాబులో మార్పు: రూ.10,000 వరకు ఆదా 30 శాతం పన్ను శ్లాబులోనూ మార్పు: రూ.90,000 వరకు ఆదా

## చైనా విస్తరణ కాంక్షకు 'పనామా'తో ట్రంప్ ఆజ్యం పోస్తున్నారా?



అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన డొనాల్డ్ ట్రంప్ ప్రారంభోపన్యాసంలో పనామా కాలువ గురించి చేసిన వ్యాఖ్యలపై విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పనామా కాలువను బల ప్రయోగంతోనైనా స్వాధీనం చేసుకుంటామంటూ ట్రంప్ చేసిన ప్రకటన ముమ్ముందు ప్రమాదకర పరిస్థితులకు దారి తీస్తుందంటున్నారు. ప్రారంభ ప్రసంగంలో ట్రంప్ పనామా కాలువ చైనా నియంత్రణలోకి వెళ్లిపోయిందని, 1977 నాటి ఒప్పందాన్ని పనామా ఉల్లంఘించిందని ఆరోపించారు. అప్పట్లో కాలువను అమెరికా మూర?ంగా పనామాకు ఇచ్చివేసిందని వ్యాఖ్యానించారు. అమెరికా నౌకల నుంచి భారీగా ఫీజులు వసూలు చేస్తోందని, అందుకే స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు. చైనా దూకుడుకు అడ్డుకట్ట వేసేందుకే ట్రంప్ ఈ ప్రకటన చేసినట్లుగా భావించినప్పటికీ డ్రాగన్ దేశ విస్తరణ కాంక్షకు బలమిస్తున్నట్లు అవుతుందని అంటున్నారు. తైవాన్‌ను, ఇతర ప్రాంతాలను కలిపేసుకునేందుకు ఇదో సాకుగా చూపే ప్రమాదముందన్న వాదనలు వినిపిస్తున్నాయి. అదే సమయంలో, తైవాన్ పట్ల చైనాను సంయమనంగా వ్యవహరించేలా చేయడమన్న దశాబ్దాల అమెరికా విధానానికి వీడ్కోలు పలుకుతూ ట్రంప్ చేసిన అనూహ్య ప్రకటన తన విస్తరణ కాంక్షకు చట్టబద్ధతగా ఆ దేశం భావించే ప్రమాదముందని చెబుతున్నారు.

### రష్యా, చైనాల సరసన అమెరికా?

అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టకమునుపే ట్రంప్ పనామా కాలువ అమెరికాకే చెందుతుందంటూ చేసిన వ్యాఖ్యలపై నిపుణులు పెదవి విరిచారు. అలాంటప్పుడు, చైనా, రుష్యాల చర్యల కంటే అమెరికా ఏవిధంగా మెరుగనే ప్రశ్న ఉత్పన్నమవుతుందని వారన్నారు. ఉక్రెయిన్ తమకే చెందుతుందంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆ దేశాన్ని ఆక్రమించుకున్నారు. తైవాన్‌ను బలప్రయోగంతోనైనా స్వాధీనం చేసుకుంటామని చైనా బెదిరింపులకు దిగుతోంది. ట్రంప్ కూడా పనామా, గ్రీన్‌ల్యాండ్‌లను సైనిక చర్యతో అయినా స్వాధీనం చేసుకుంటామంటున్నారు. ఆ రెండు దేశాలకు, అమెరికాకు తేడా ఏముంటుంది?'అని న్యూయార్క్‌కు చెందిన జర్నలిస్ట్ గెరాల్డో రివెరా 'ఎక్స్'లో పేర్కొన్నారు. సార్వభౌమ దేశాన్ని స్వాధీనం చేసుకుంటామనడం ట్రంప్ విస్తరణవాదానికి ఉదాహరణ అని వాషింగ్టన్‌కు చెందిన మరో జర్నలిస్ట్ పేర్కొన్నారు.

### చైనాకు ఓ అవకాశం కానుందా?

పనామా కాలువతోపాటు సరిహద్దులను ఆనుకుని ఉన్న కెనడాను, ఉత్తర అట్లాంటిక్ సముద్రంలోని డెన్మార్క్ పాలనలోని గ్రీన్‌ల్యాండ్‌ను కలిపేసుకుంటామంటూ ట్రంప్ చేసిన ప్రకటనలు.. రష్యా, చైనాలు కూడా తమ ఆక్రమణలను అమెరికా గుర్తిస్తుందనే సంకేతాలిచ్చినట్లవుతుందని సీఎన్ఎన్ యాంకర్ జిమ్ సియుట్టో 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఇటువంటి ప్రకటనలు అమెరికా విశ్వసనీయతను దెబ్బతీస్తాయని, చైనాకు విస్తరణకు గేట్లు తెరిచినట్లవుతుందని ఆ దేశ విశ్లేషకులు అంటున్నారు. ఒక వేళ అమెరికా గ్రీన్‌ల్యాండ్‌ను ఆక్రమిస్తే చైనా తైవాన్‌ను తప్పక స్వాధీనం చేసుకుంటుందని వాంగ్ జియాంగ్‌యు అనే హాంకాంగ్ ప్రొఫెసర్ స్పష్టం చేస్తున్నారు. అత్యంత క్లిష్టమైన తైవాన్ అంశం సహా అన్ని విషయాలపైనా ట్రంప్‌తో బేరసారాలకు అవకాశముంటుందని చైనా అధికార వర్గాలు భావిస్తున్నాయని షాంఘైలోని ఫుడాన్ వర్సిటీ ఇంటర్నేషనల్ స్టడీస్ ప్రొఫెసర్ ఝావో మింగ్‌హావో అంటున్నారు.

### కాలువపై చైనా పెత్తనం నిజమేనా?

పసిఫిక్-అట్లాంటిక్ సముద్రాలను కలుపుతూ అమెరికా ప్రభుత్వం 1904-1914 సంవత్సరాల మధ్య పనామా కాలువను తవ్వించింది. దీనివల్ల ఈ రెండు సముద్రాల మధ్య ప్రయాణ దూరం చాలా తగ్గింది. 1977లో కుదిరిన ఒప్పందం ప్రకారం 1999 నుంచి పనామా నియంత్రణ కొనసాగుతోంది. పనామా కాలువ గుండా వెళ్లే ఓడల్లో 70 శాతం అమెరికావే కావడం గమనార్హం. భద్రతకు ముప్పు కలిగితే కాపాడేందుకు అమెరికా జోక్యం చేసుకోవచ్చు. ప్రస్తుతం, కాలువను చైనా నియంత్రించడం లేదు, నిర్వహించడం లేదు. కానీ, హాంకాంగ్‌కు చెందిన సీకే హచిసన్ అనుబంధ కంపెనీ పనామా కాలువలోని కరీబియన్, పసిఫిక్ ఎంట్రన్స్ వద్ద నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తోంది. ఇదికాకుండా, చైనా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్‌లో 2017లో చేరిన మొట్టమొదటి లాటిన్ అమెరికా దేశం పనామాయే. 2016లో చైనా ప్రభుత్వ సీవోఎస్‌సీవోకు చెందిన ఓట మొదటిసారిగా పనామా కాలువలోకి ప్రవేశించింది. అదే ఏడాది, చైనా కంపెనీ లాండ్‌బ్రిడ్జి గ్రూపు మార్గరిటా దీవిలోని అతిపెద్ద నౌకాశ్రయాన్ని కొనుగోలు చేసింది. పనామా కాలువపై మరో వంతెన నిర్మాణ కాంట్రాక్టును చైనా కంపెనీలే దక్కించుకున్నాయి. ఈ ప్రాంతంలో చైనా ప్రాబల్యం విస్తరిస్తుండటం అమెరికాకు కంటగింపుగా మారింది. 'సాంకేతికంగా కాలువపై హక్కులు మావే. మరో దేశం చేతుల్లోకి కాలువ వెళుతోంది. వాస్తవానికి పరాయి దేశం తన కంపెనీల ద్వారా కాలువపై పెత్తనం సాగిస్తోంది'అని విదేశాంగ మంత్రి మార్కో రుబియో సైతం పేర్కొన్నారు. కాలువను అమెరికా కొంటుందనే ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు.

## ఆశయాన్ని దెబ్బతీసే ఆచరణ?




రాజకీయాలకు అతీతంగా సాగాల్సిన విద్యారంగానికీ రంగులు అంటుకున్నాయి. కేంద్రం ఇటీవల జారీ చేసిన 'యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిబంధనలు - 2025' ముసాయిదా చర్చనీయాంశమైంది. విశ్వవిద్యాలయ ఉపకులపతుల ఎంపిక ప్రక్రియను సమూలంగా మార్చేస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి వెలువరించిన ఈ ముసాయిదా బీజేపీయేతర ప్రభుత్వాలున్న రాష్ట్రాలలో రచ్చ రేపుతోంది. ఉమ్మడి జాబితాలోని అంశమైన విద్యారంగంలో సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం పెత్తనం చేయాలనుకుంటున్నదన్నది ప్రతిపక్షాల ఆరోపణ. తాజా యూజీసీ ముసాయిదా అందుకు నిదర్శనమన్నది వాటి భావన. రాష్ట్ర గవర్నర్ నిర్వాకమా అని ఇప్పటికే పలు యూనివర్సిటీల్లో వీసీలు లేకుండా పోయిన తమిళనాడు ఈ ముసాయిదాను తక్షణమే ఉపసంహరించాలని కేంద్రాన్ని కోరుతూ చట్టసభలో తీర్మానం చేయడం గమనించాల్సిన అంశం. వీసీల పదవీ కాలాన్ని మూడు నుంచి అయిదేళ్ళకు పెంచడం మంచిదే అయినా, పరిశ్రమ నిపుణులు, ప్రభుత్వ ఉన్నతాధికారుల పేరిట కాషాయ భక్తుల్ని వీసీలను చేస్తారన్న అనుమానాలకు జవాబు దొరకడమే కష్టంగా ఉంది. ముసాయిదా ప్రకారం వైస్‌ఛాన్సలర్ల (వీసీల) నియామకం కోసం ముగ్గురు సభ్యుల అన్వేషణ, ఎంపిక కమిటీని నియమించే అధికారాన్ని ఛాన్సలర్లకు, అంటే కేంద్రసర్కార్ నియమించే ఆ యా రాష్ట్రాల గవర్నర్లకు కట్టబెట్టారు. ఒకవేళ మార్గదర్శకాలను గనక అమలు చేయకుంటే... సదరు విద్యా సంస్థను యూజీసీ పథకాల నుంచి, లేదంటే అసలు డిగ్రీ కోర్సులు చెప్పడానికైనా వీలు లేకుండా బహిష్కరించవచ్చు. ఈ ముసాయిదాపై సంబంధిత వర్గాలు, సామాన్య ప్రజలు నెల రోజుల్లోగా తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు చెప్పాలని కేంద్రం కోరుతోంది. వైస్-ఛాన్సలర్ మాట అటుంచి, పాఠశాల నుంచి కాలేజ్‌లు, విశ్వవిద్యాలయాల దాకా విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేస్తుంటే, రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్ హోదానైనా కేంద్ర ప్రభుత్వం నియమించిన వ్యక్తి (గవర్నర్)కి అసలెలా కట్టబెడతారన్నది తమిళనాడు సీఎం స్టాలిన్ సహా పలువురి ప్రాథ మిక ప్రశ్న. సమాఖ్య స్ఫూర్తినే దెబ్బ తీసేలా ఉన్న తాజా ముసాయిదాను వ్యతిరేకిస్తూ, ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలు చట్టసభల్లో తీర్మానాలు చేయాలని ఆయన ఏకంగా పిలుపునివ్వడం విశేషం. ఇప్పటికే తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ సహా అనేక రాష్ట్రాల్లో ప్రజలెన్నుకున్న ప్రభుత్వా లకూ, పై నుంచి వచ్చిన గవర్నర్లకూ మధ్య నిత్య ఘర్షణ చూస్తూనే ఉన్నాం. రాష్ట్ర సర్కార్లు నడిపే పలు విశ్వవిద్యాలయాల్లో సదరు గవర్నర్లే ఛాన్సలర్లు. వీసీల నియామకంపై వాళ్ళు రాష్ట్ర ప్రభు త్వాల అభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఉదంతాలు కోకొల్లలు. ఇప్పటి వరకు వీసీల నియామక అన్వేషణ కమిటీలను రాష్ట్ర ప్రభుత్వాలే ఏర్పాటుచేసేవి. తాజా ముసాయిదా ప్రకారం ఆ కమిటీల నియామకం సైతం ఛాన్సలర్లయిన గవర్నర్ల చేతిలోకి వెళ్ళిపోనుంది. ఢిల్లీ నుంచి తాము పంపే రబ్బరు స్టాంపులతో రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్ని సైతం తమ చేతుల్లోకి తీసుకోవాలన్న ప్రయత్నమిది అని ప్రతిపక్షాల ఆరోపణ. కేంద్ర పాలకులు ఆ ఆరోపణల్ని నిజం చేయరాదు. నిజానికి, నూతన జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ) అమలు చేస్తామంటూ కేంద్రం ప్రకటించి మూడున్నరేళ్ళు దాటినా, ఉన్నత విద్యాసంస్థల సంస్కరణ నేటికీ నత్తనడక నడుస్తోంది. దీర్ఘకాల లోపాల్ని సవరించి, ఆధునిక కాలానికీ, విజ్ఞానాధారిత ఆర్థిక వ్యవస్థ అవసరాలకూ తగ్గట్లు యూనివర్సిటీలను తీర్చిదిద్దాల్సి ఉంది. ఉన్నత విద్యకు సంబంధించి నియంత్రణ వ్యవస్థయిన యూజీసీది అందులో ప్రధాన బాధ్యత. అతిగా నియంత్రిస్తోందంటూ గతంలో విమర్శలను ఎదుర్కొన్న యూజీసీ వైఖరి తాజా ముసాయిదాలో కొంత మారినట్టు కనిపిస్తోంది కానీ, కొత్త విమర్శలకు తావిచ్చింది. ఫలానా అంశం బోధించాలంటే అందులో పీజీ చేసి ఉండాల్సిందేనన్న అర్హత ప్రమాణాల్ని సడలించడం, వీసీ పదవికి పరిశ్రమలోని సీనియర్లు, ఉన్నతాధికారులకు సైతం వీలు కల్పించడం లాంటివి కొందరు స్వాగతిస్తే, మరికొందరు వ్యతిరేకిస్తున్నారు. ముఖ్యంగా,సంస్థాగత స్వతంత్రత ఎన్ఈపీ ప్రధానోద్దేశమైతే... తద్విరుద్ధంగా వీసీల నియామకంలో గవర్నర్లకు పెద్దన్న పాత్ర కల్పించడంతో కథ మళ్ళీ మొదటికొచ్చింది. 'నీ ఎడమ చేయి తీయి... నా పుర్ర చేయి పెడతా' అన్నట్టు ఇక వీసీల ఎంపికలో రాష్ట్రం బదులు కేంద్రం పట్టు బిగుస్తుందన్న మాట. పార్లమెంట్ చేసిన 1956 నాటి చట్టం ప్రకారం తన పరిధిలోకే రాని వీసీల ఎంపిక, నియామకాన్ని యూజీసీ నియంత్రించాలనుకోవడం సమస్యే కాదు రాజ్యాంగపరమైన చిక్కులు తెస్తుంది. గతంలో శాస్త్రవేత్త నాయుడమ్మ లాంటి వారిని వీసీలుగా నియమించినప్పుడు, వారి విజ్ఞానం విద్యాలయాలకు వన్నె తెచ్చింది. అలా చూస్తే, అధ్యాపక వర్గానికి ఆవల ఉన్న వృత్తి నిపుణులకు సైతం తలుపులు తెరవడం వల్ల ఉన్నత విద్యా సంస్థల్లో ప్రతిభావంతుల సమూహం పెరగడం మంచిదే. యూనివర్సిటీల్లో నియామక నిబంధనల్ని సరళం చేయడం స్వాగతించాల్సిందే. కానీ, ఇప్పుడైనా, అప్పుడైనా వీసీ పదవిని రాజకీయ నియామకంగా మార్చడంతోనే అసలు సమస్యంతా! వీసీల నియామకాల్లో రాజ్‌భవన్‌ను కీలకంగా మార్చడమన్నది అసలు ఎన్ఈపీ లక్ష్యాలకే విరుద్ధం. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో యూనివర్సిటీలు అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలకూ, గవర్నర్లకూ మధ్య నలిగి పోతున్నాయి. వీసీల ఎంపిక సైతం గవర్నర్ల చేతికొచ్చాక పరిస్థితేమిటో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఉన్నత విద్యాలయ ప్రాంగణాన్ని నడిపే ఉత్తముడి ఎంపిక ఇటు రాష్ట్రం, అటు కేంద్రాల రాజకీయ ఒత్తిళ్ళకు అతీతంగా ఉన్నప్పుడే ఫలితం ఉంటుంది.